www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

31 YEARS

సంపుటి : 31, సంచిక : 115 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 07 AUGUST 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

## తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం

మిగతా 2లో

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



**ఢిల్లీ, ప్రజాదర్బార్ :** దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** కేంద్రం హెూం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు.



## సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట

- తరువాయి 2లో..

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ



**జగిత్యాల, ప్రజాదర్బార్ :** తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీక చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి

- తరువాయి 2లో..

# ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు



## కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు.

# బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

➢ 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం : బండిసంజయ్



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు.

# ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

## చిక్కుకుపోయిన యాత్రికులు



**ఢిల్లీ, ప్రజాదర్బార్ :** హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే

మిగతా 2లో

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నింది తురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యు లతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు.

# కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్



- 42శాతం రిజర్వేషన్లలో వారికి అండగా నిలబడ్డాం
- బిసి కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
- ఢిల్లీ మహాధర్నాలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్‌కు కనువిప్పు కలగాలని.. మోడీ తల్చుకుంటే సాయంత్రానికే బీసీలకు 42 శాతం

⏭ తరువాయి 2లో..

## తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

### ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలేం: హరీశ్‌రావు



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ స్పూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేర్పించారని గుర్తుచేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాలకు వారి పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి,

⏭ తరువాయి 2లో..

# బహుభాషా దేశంలో అనువాదం అవశ్యం

- గీతం కార్యశాలలో స్పష్టీకరించిన ప్రముఖ రచయిత, అనువాదకుడు జెర్రీ పింటో



**పటాన్ చెరు, ఆగస్టు 6, (ప్రజాదర్బార్):**
బహు భాషలు మాట్లాడే మనదేశంలో అనువాదం ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఒకరి సంస్కృతి, సంప్రదాయాలను మరొకరు తెలుసుకోవడానికి ఇది అత్యావశ్యకమని ప్రముఖ రచయిత, అనువాదకుడు జెర్రీ పింటో అన్నారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల సృజనాత్మక రచన కార్యశాలలో ప్రధాన వక్తగా ఆయన పాల్గొన్నారు. కార్యశాల ముగింపు సదస్సులో, అనువాదం యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం జెర్రీ పింటో ప్రసంగించారు. ఒక భాష నుంచి మరొక భాషకు పదాలను అనువదించే సాంప్రదాయ ఆలోచన కంటే అనువాదం చాలా ప్రాథమికమైనదని ఆయన నొక్కి చెప్పారు. ప్రసంగం అనేది అనువాద చర్యగా పింటో అభివర్ణించారు. ఒక వ్యక్తి మాట్లాడేటప్పుడు, గాలి స్వర తంతువుల ద్వారా వెళుతుందన్నారు. ఒక పదార్థ మాధ్యమం ద్వారా మరొక వ్యక్తి కర్ణభేరిలోకి ప్రయాణించే కంపనాలను సృష్టిస్తుందని చెప్పారు. మెదడులోని ఎలక్ట్రోకెమికల్ సిగ్నళ్ళుగా మారి, అక్కడ అవి అర్థంలోకి రూపాంతరం చెందుతాయన్నారు. మాట్లాడటం, వినడం యొక్క ప్రతి చర్యలో, మనం యాంత్రిక శక్తి నుంచి ఎలక్ట్రోకెమికల్ శక్తికి, తిరిగి ప్రసంగానికి అనువదిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిర్దిష్ట అజెండాలతో తరచుగా ఉపయోగించే భాష కవిత్వం, సాహిత్యంలో పవిత్ర మూలాలను కలిగి ఉందని, లిపిలు భాషా పరిణామంలో మైలురాళ్ళుగా ఎలా ఉన్నాయో జెర్రీ వివరించారు. పండితుడు జీ.ఎన్. దేవిని ఉటంకిస్తూ, భారతదేశంలో 1,037 భాషలున్నాయన్నారు. ఈ భాషా సంపదలను సంరక్షించడం, అర్థం చేసుకోవడంలో అనువాదం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అనువాదం లేకుండా ప్రజలు విభిన్న సాహిత్యాలను పొందలేరన్నారు. కొన్నిసార్లు అనువాదాలు కూడా అసలు సారాంశాన్ని ప్రతిబింబించలేవని, అటువంటప్పుడు వీలైతే మూల గ్రంథాలను చూడడం ఉత్తమ మార్గంగా ఆయన అభివర్ణించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో అనువాద పాత్రపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, సాధారణ సాంకేతిక అనువాదాలు త్వరలో ఆటోమేటెడ్ కావచ్చేమో గానీ, సాహిత్య అనువాద కళ భర్తీ చేయలేనిదిగా ఉంటుందని పింటో అంచనా వేశారు. బైబిల్ మాదిరి అనువాదం ఎప్పుడూ పూర్తి కాదని, కానీ విధానం, అవగాహనలో సమూల మార్పులతో ఇది నిరంతరం అభివృద్ధి చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ భాషలను అన్వేషించడానికి తమకు తాము కట్టుబడి ఉండాలని సదస్యులకు సూచించారు. రాబోయే 12 నెలల్లో, 12 వేర్వేరు భారతీయ భాషలలో ప్రతిదానిలో కనీసం ఒక పుస్తకాన్ని కొనుగోలు చేసి వాటిని చదవమని విద్యార్థులను జెర్రీ పింటో ప్రోత్సహించారు. ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ సయంతన్ మండల్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ డీ.ఆర్.పీ.చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని, సుసంపన్నమైన సాహిత్య అనుభవాన్ని పొందారు.

# అగ్రికల్చర్ ఎంతామాలజీలో దండేపల్లి వాసి పిహెచ్‌డి



**దండేపల్లి, ఆగష్టు 6(ప్రజా దర్బార్) :**
దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి పోషన్న – ప్రమీల దంపతుల కుమారుడు గొల్లపల్లి రవి పశ్చిమ బెంగాల్ లోని బిధాన్ చంద్ర కృషి విశ్వవిద్యాలయం నుండి ఎంతామాలాజీలో డిపార్ట్మెంట్ లో పప్పు ధాన్యాల పంటల్లో చీడ పీడల నివారణ, నిర్వహణ, త్రిప్స్ మరియు మచ్చల కాయ తొలుచు పురుగుల గురించి వ్యవసాయ పరిశోధన అనే టాపిక్ పై రిసెర్చ్ చేసి పిహెచ్‌డి పట్టా పొందాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన రవిని తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ చదివించారు. రవి ఐదవ తరగతి వరకు భారతి విధా నికేతన్ దండేపల్లి, తర్వాత గురుకుల పాఠశాల ముధోల్, బీఎస్సీ అచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్, వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం ఒడిషాలో పిజి చదివాడు. సాదారణ కుటుంబంలో జన్మించిన రవి పిహెచ్‌డి సాధించడం పట్ల అతని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# స్వయంభు శ్రీకృష్ణ స్వామి జాతరకు ముస్తాబ్ అవుతున్న దేవాలయము



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6( ప్రజా దర్బార్ ):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం ప్రతి సంవత్సరం స్వామివారి జాతర ఆగస్టు మాసంలో జరుగుతుంది. అలాగే ఈ జాతరకు సుదూర ప్రాంతాల నుంచి ప్రతి సంవత్సరం మొక్కుబడి ఉన్న భక్తులు ఈ జాతరకు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారికి కొబ్బరి టెంకాయలు మరియు పూలు అలాగే వారి యొక్క మొక్కులు చెల్లించు కుంటారు. మరియు స్వామివారి దేవాలయం రంగురంగులతో ముందుగానే ముస్తాబ్.

# విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ముందస్తుగానే పాఠాలు చదివి.. తరగతి గదికి వెళ్లాలి**

**గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి..**

**తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్‌లో ఆకస్మిక తనిఖీ**

**తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల, తంగళ్ళపల్లి, ఆగస్టు – 06, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను, చీర్లవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని తరగతి గదులు, స్టాఫ్ రూమ్, స్టోర్ రూమ్, కిచెన్, లైబ్రరీ, టాయిలెట్స్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, మైక్రోబాయాలజీ ల్యాబ్ లను ఫ్యాషన్ డిజైనింగ్ ఫోటోగ్రఫీ స్టూడియోలను పరిశీలించారు. విద్యార్థులతో విద్యాభ్యాసం గురించి ముచ్చటించారు.



**బాస్కెట్బాల్ కోర్టును ఏర్పాటు చేయాలి**

హిస్టరీ సబ్జెక్టులో విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించి.. ప్రశ్నలు అడిగి సమాధానలు రాబాట్టారు. విద్యార్థులు ప్రతిరోజు సాయంత్రం ఆదుకునేందుకు బాస్కెట్బాల్ కోర్టును ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు అన్ని సబ్జెక్ట్స్ లపై పట్టు సాధించాలని సూచించారు. పాఠ్యాంశాలపై వచ్చే సందేహాలు, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

**విద్యాలయాల ఆకస్మిక తనిఖీ**

తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో పాఠ్యాంశాల బోధనను పరిశీలించారు. ప్రతి విద్యార్థితో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, ఇతర పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, సమస్యల పరిష్కారంపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

**గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి..**

జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంజూరు చేస్తున్నారు. ఇందులో భాగంగా చీర్లవంచ గ్రామంలోని పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దానిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.

# ఘనంగా టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు




**ప్రజాదర్బార్,కరీంనగర్ :**
టి.ఎన్.జి.ఓ.భవన్‌లో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్,టి.ఎన్.జి.ఓ.లా రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు,వారి కార్యవర్గ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా ఉద్యోగుల సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఇలా పేర్కొన్నారు.ప్రస్తుతం ఉద్యోగులు తీవ్ర నిరాశ, నిస్సహాయతలో ఉన్నారు.నెలకు ?700 కోట్లు బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం తెలిపినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు.ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌పై మాటలేదు.డిఏలు, పిఆర్సీలపై స్పందన లేదు. ప్రభుత్వం నిమ్మకు నీరు చల్లినట్టుగా వ్యవహరిస్తోంది. ఆగస్టు 15 నాటికి పెండింగ్ బిల్లులు, హెల్త్ స్కీమ్‌పై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, జేపీసీ తరఫున ఉద్యమ కార్యాచరణ చేపడతాం.ఇక జిపిఎఫ్ లోన్లు, పదవీవిరమణ లాభాలు రాక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బిడ్డల పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు కూడా భరించలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు.ఉద్యోగుల శ్రమ ఫలితంగా వచ్చిన డబ్బులను వేరే అవసరాలకు వినియోగించడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్,జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం తరపున ఘనంగా సన్మానం నిర్వహించారు.టి.ఎన్.జి.ఓ.ల. పెద్దపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి సర్దార్ హర్మేందర్ సింగ్ సంప్రదాయంగా మెమెంటో బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు:టీ.ఎన్.జి.ఓ.ల. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు: దారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి: సంగం లక్ష్మణరావు టి ఎన్జీవోల నాయకులు ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్,సర్దార్ హర్మేందర్ సింగ్ఉపాధ్యాయుల చంద్రశేఖర్,గంగారపు రమేష్, రాజేష్ భరద్వాజ్, సుమంత్రావు రావు,4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోటా రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల ఐటీడీఏ పీవో ను కలిసిన సబ్ కలెక్టర్



**భద్రాచలం. ఆర్ సి 06 ఆగస్టు 25. ప్రజా దర్బార్ ప్రతినిధి.**
భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్ట భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను ఐటిడిఏ కార్యాలయంలోని పిఓ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని పి ఓ ఛాంబర్ లో పిఓను కలిసి గిరిజన గ్రామాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరును చర్చించి సబ్ కలెక్టర్కు పిఓ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఆదివాసి గిరిజనులు యొక్క భూ సమస్యలు మరియు వారి పంట పొలాలకు రెవెన్యూ సమస్యలు, కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కరించి గిరిజనులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని ఐటిడిఏ పిఓ సబ్ కలెక్టర్కు సూచించారు.



# సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

(మొదటి పేజీ తరువాయి)

కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటులో మోదీ సర్కార్‌తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోదీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా? మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదాప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ

(మొదటి పేజీ తరువాయి)

భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో వద్ద లభించిన రూ.22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

(మొదటి పేజీ తరువాయి)

సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్–సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

(మొదటి పేజీ తరువాయి)

వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారని తెలిపారు. జయశంకర్ సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మహిళా ప్రతినిధి పట్ల పోలీసు చర్యలు బాధాకరం : హరీశ్‌రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని, మొట్టమొదటి మహిళా హోంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరారు.

# కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు.

## సంపాదకీయం

# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# జయశంకర్ సార్ గొప్ప పోరాట యోధుడు

**ఆయన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేశారు**

**తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా జీవించిన మహనీయుడు**

**కోట్లాదిమందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు**

**జయశంకర్ సార్‌కు ఘన నివాళి**

**వెలిచాల ప్రజా కార్యాలయంలో జయంతి వేడుకలు**



**ప్రజాదర్బార్, కరీంనగర్.**

తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ గొప్ప పోరాటయోధుడు అనీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. బుధవారం జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆ మహనీయుడి చిత్రపటం వద్ద వెలిచాల రాజేందర్ రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన కృషిని రాజేందర్ రావు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా జీవించి కోట్లాదిమంది ప్రజల్లో సార్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ ను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్తు ఎజెండాను ఆయన ఎప్పటికీ వదిలిపెట్టలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ కర్త కర్మ క్రియగా వ్యవహరించారనీ, ఆయన సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రజలు కన్న కలలు నిజం చేసిన చేసిన మహనీయులు జయశంకర్ సార్ అనీ, తెలంగాణ ఉద్యమంలో అందరికీ మార్గదర్శకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. మా తండ్రి జగపతిరావుతో జయశంకర్ సార్ కు ప్రత్యేక ఆత్మీయత.. అనుబంధం ఉందనీ, అనేకమార్లు మా ఇంటికి సార్ వచ్చారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఆయన మార్గదర్శకంగా నిలిచారని రాజేందర్ రావు గుర్తు చేశారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని రాజేందర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్స్ నేతి కుంట యాదయ్య, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల నర్మదా నర్సన్న, కోటగిరి భూమా గౌడ్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తాండ్ర శంకర్, అనంతల రమేష్ పటేల్ గుమ్మడి రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం పరితపించిన వ్యక్తి జయశంకర్



**కలెక్టరేట్‌లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,ఆగస్టు 6(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పరితపించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ సైద్ధాంతిక కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. దురదృష్టవశాత్తు స్వరాష్ట్ర సాధనను ఆయన చూడలేకపోయారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేలాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఎంతగానో కృషిచేశారని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమకారునిగా, రచయితగా, ఎన్నో ఉన్నత చదువులు చదివిన మేధావిగా సుపరిచితులు అని చెప్పారు. అందరూ స్వరాష్ట్రంలో ప్రో. జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఏవో సూర్యారావు, డీఆఈవో పరుశురాం, మెప్మా పిడి సుభాష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం అందిస్తూ... పాఠాలు బోధించాలి

**రూ. 20 కోట్లతో 170 అంగన్వాడీ కేంద్రాలు నిర్మిస్తాం..**

**ఆరు నెలల్లో అందుబాటులోకి తీసుకువస్తాం..**

**తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా ఏర్పాటు చేసిన 2 అంగన్వాడి భవనాలను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**తంగళ్ళపల్లి, ఆగస్టు 06, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ప్రీ ప్రైమరీ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా నిర్మించిన రెండు అంగన్వాడీ కేంద్రాల భవనాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49 నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా నిర్మించిన రెండు అంగన్వాడీ కేంద్రాల భవనాలను ప్రారంభించామని వివరించారు. ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ.. పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. పక్కా భవనాలతో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, స్థానిక నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ కవి తెలంగాణ సాధన కొరకు పోరాడినటువంటి గద్దర్ రెండో వర్ధంతి ఆమనగల్లు



**అతిథిగా గద్దర్ అభిమాన సంఘం కన్వీనర్ న్యాయవాది లక్ష్మణ్ శర్మ**

**సామాజిక కార్యకర్త పాపిశెట్టి రాము పాల్గొన్న**

**ఆమనగల్ ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా దర్బార్**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో విప్లవ కవి గద్దర్ రెండవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పాపిశెట్టి రాము పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ నిరుద్యోగులకు విద్యా వైద్యం ప్రభుత్వ ఉద్యోగాల కల్పన కొరకు సాగునీరు తాగునీరు కల్పిన కొరకు ఎంతో కష్టపడి ప్రజల బాగు కొరకు రాష్ట్ర సిద్ధి కొరకు అందరూ నిరుద్యోగులు ఉస్మానియా క్యాంపస్ విద్యార్థులు పల్లె పల్లెకు వెళ్లి ఆటలతో పాటలతో తెలంగాణ రాష్ట్ర స్థితి కొరకు గద్దర్ అడుగుజాడల్లో తెలంగాణ రాష్ట్ర సిద్ధు కొరకు పోరాడినటువంటి నాయకుడు వద్దని ఆయన కొనియాడారు ఆమనగల్ లో ప్రముఖ న్యాయవాది లక్ష్మీ శర్మ సర్దార్ అభిమాన సంఘం కన్వీనర్ గద్దారు చేసినటువంటి సేవలను కొనియాడారు అదేవిధంగా ఆయన చేసిన విప్లవ భావాలు బీదల కొరకు యుక్తి కొరకు ఆనాటి నటువంటి నాయకులు ఎన్నో చిత్ర చిత్రహింసలు పెట్టి కారాగారంలోకి కూడా వెళ్లి తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడినటువంటి నాయకుడు గద్దర్ అని కొనియాడారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గద్ద రెండో వర్ధంతి అతని అభిమానులు కళాకారులు ఎంతో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో అంబేద్కర్ పూలే నాయకులు సుధాకర్ కార్యవర్గ సభ్యులు కళాకారులు జక్కు గోపాల్ బిక్షపతి రజక సువర్ణక్క సుకుమార్ రవి రామస్వామి నరసింహ శేఖర్ వెంకటయ్య వెంకటమ్మ నాగేష్ జంగమ వెంకటయ్య కలకొండ రాములు ఇతరులు పాల్గొన్నారు .

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం**

**ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభాను**





**టేకులపల్లి, ఆగస్టు06, ప్రజాదర్బార్:**

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభాను సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి సిఐ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మండల కేంద్రంలోని మూడ్ తండా, లచ్చతండ, సింగ్యా తండాలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి, ఇల్లందు సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, టేకులపల్లి, బోడు, ఆళ్లపల్లి, కాచనపల్లి, ఇల్లందు ఎస్ఐలు రాజేందర్, శ్రీకాంత్, సోమేశ్వర్, నాగుల్ మీరా, సూర్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని అక్రమిస్తే కఠిన చర్యలు

**- మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ**




**జిన్నారం, ఆగస్టు 6 (ప్రజాదర్బార్)**

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిన్నారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గడ్డపోతారం మునిసిపాలిటీ పరిధిలోగల ఖాజీపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 208లో గల భూమిని గతంలో కొంత మంది కబ్జాదారులు కబ్జా చేయడం జరిగింది. కబ్జా దారులపై కేసులు నమోదు చేసి భూమిని మండల రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ అట్టి భూమిలో సూచిక బోర్డును ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకముందు మండల పరిధిలోని ఏ ప్రభుత్వ భూమిలోనైనా ఏలాంటి నిర్మాణాలు చేపట్టిన, ఎవరైనా ఆక్రమించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**అభినందించిన ఇంచార్జీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం**



**కుల్కచర్ల, ఆగస్టు 06 (పరిగి, ప్రజాదర్బార్)**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికలో పదవ తరగతి చదువుతున్న అమృత్,ప్రవీణ్,9వ తరగతి చదువుతున్న వినయ్ కుమార్ అథ్లెటిక్స్, జావెలిన్ త్రో లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జనగాం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందంతో క్రీడాకారులను బుధవారం పాఠశాల ఆవరణలో అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధితులకు సఖీ కేంద్రం అండగా నిలవాలి

**–నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6,ప్రజా దర్బార్:**

బాధితులకు సఖి కేంద్రం అండగా నిల వాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న సఖి కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్ లను పరిశీలించారు.సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ,వైద్య,వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం చేయాలని సఖీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకులు పాల్గొన్నారు.

## 17వ పోలీస్ బెటాలియన్లో ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు..






**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్, సర్దాపూర్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ బుధవారం ఎం.ఐ. సురేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలో సురేష్ మాట్లాడుతూ, 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ వంటి అనేక ఉద్యమాలలో ప్రొ. జయశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తన ప్రసంగాల ద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను దేశవ్యాప్తంగా తెలియజేశారని, తెలంగాణ గురించి పుస్తకాలు కూడా రాశారని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన కృషి ఎంతో గొప్పదని, ఆయన లేకపోవడం బాధాకరమని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వరరావుతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలను మించిన ఔషధం లేదు



**నిజాంసాగర్(జుక్కల్) ఆగష్టు 6, ప్రజాదర్బార్:**

పుట్టిన పసిబిడ్డలకు తల్లిపాలను మించిన ఔషధం మరొకటి లేదని హెల్త్ సూపర్ వైజర్ ఎలిజబెత్ రాణి అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామ అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు అత్యంత అవసరం అన్నారు. తల్లిపాలు చిన్నారులను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. ఆరోగ్యవంతమైన బిడ్డలకు తల్లిపాలు మొదటి రోగనిరోధక టీకాల వలె పనిచేస్తాయని, ముఖ్యంగా పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు బిడ్డకు అధిక రోగనిరోధక శక్తిని కలిగిస్తాయని చెప్పారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను అధికారులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఫర్హాన, గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమ్ రావు, అంగన్ వాడీ టీచర్ బంజ అనిత, ఆశ వర్కర్ లక్ష్మి, కారోబారి సాయిలు, తల్లులు, పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి



**హన్మకొండ, ఆగస్టు 6(ప్రజాధర్బార్):**

తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న చల్ల శ్రీలత రెడ్డి



**హుజూర్నగర్ ఆగస్టు 6 ప్రజాదర్బార్**

హుజుర్నగర్ పట్టణ కేంద్రంలో టౌన్ బిజెపి అధ్యక్షులు కొండా హరీష్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.

# పాడి పశువులతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి : జిల్లా కలెక్టర్

**తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**తంగళ్ళపల్లి, ఆగస్టు-06, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

నేడు పంపిణీ చేస్తున్న పాడిపశువులను వినియోగించుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు , కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ జిల్లా వెటర్నరీ అధికారిని ఆదేశించారు. నేడు 14 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 28 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఎటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన ప్రజలు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు మేం పడుతుందని అన్నారు. సబ్సిడీతో పంపిణీ చేసిన భక్తులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతి పశువుకు భీమ సౌకర్యం కూడా కల్పించామని అన్నారు. పశువుల ద్వారా ప్రతిరోజు 2000 రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షా కాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని , వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు స్కీం పేరుతో స్కాం లకు పాల్పడ్డారని తెలిపారు. ప్రభుత్వ పథకం ద్వారా అందించే బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ,లి పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని లక్ష్యంతో పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని , లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. పశువులకు అందించే గడ్డి ఆహారంలో ఎటువంటి కెమికల్ వాడవద్దని, సిరిసిల్ల లో పాలు అమ్ముకోవాడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు కోసం పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహాధర్నా

**- చాగర్లముడి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి**




**మరిపెడ ప్రజా దర్బార్ ఆగస్టు 6:-**

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లముడి శ్రీధర్ డిమాండ్ చేశారు. పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో చాగర్లముడి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుంటే సెప్టెంబర్ 1న పదివేల మంది ఉపాధ్యాయులతో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని శ్రీధర్ కోరారు. ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని చెప్పారు. డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాయగాని రాంమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బూరి సునీల్ కుమార్,మండల బాధ్యులు శ్రీను, లెనిన్, శ్రీధర్, భరత్, సురేష్, కేదారి, రవి, జహీరుద్దీన్, వెంకటేశ్వరరావు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో జర్నలిస్టులకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పోటీలు




**హన్మకొండ, ఆగస్టు 06 (ప్రజాధర్బార్):**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టుల కోసం ఫోటో పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రకటించారు. ఇప్పటివరకు వరంగల్‌లో ఫోటో జర్నలిస్టులకు ప్రత్యేకంగా ఎవరూ పోటీలు నిర్వహించలేదని, తమ కమిటీ చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు పోటీల్లో పాల్గొనేవారు తమ ఫోటోలను పంపించవచ్చని తెలిపారు. బెస్ట్ న్యూస్ పిక్చర్, ఫీచర్, కల్చర్ విభాగాల్లో 8/12 సైజుల్లో ఫోటోలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరు మూడు ఫోటోలు పంపించవచ్చని, ఉత్తమ న్యూస్ పిక్చర్‌కు ప్రథమ బహుమతిగా రూ.10,000, ఉత్తమ ఫీచర్ ఫోటోకు ద్వితీయ బహుమతిగా రూ.5,000, ఉత్తమ కల్చర్ ఫోటోకు తృతీయ బహుమతిగా రూ.3,000 నగదుతో పాటు షీల్డ్, సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. కన్సోలేషన్ బహుమతి కింద రూ.1,000 నగదు, షీల్డ్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే ఫోటో జర్నలిస్టులు ఫోటోలను నేరుగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపవచ్చని, పోస్టు ద్వారా పంపేవారు "గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, హౌజ్ నెంబర్ :7-1-99/C, ఫైర్ స్టేషన్ ఎదురుగా, బాలసముద్రం, హన్మకొండ, పిన్ కోడ్ :506001" అడ్రస్‌కు పంపాలని సూచించారు. మరిన్ని వివరాలకు క్లబ్ బాధ్యులైన గోకారపు శ్యాం (9000283008), సంపేట సుధాకర్ (9985410386), పెద్దపల్లి వరప్రసాద్ (9912199869), వీరగోని హరీష్ (9985411670) లను సంప్రదించవచ్చని అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, సహాయకార్యదర్శులు, ఈసీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజాదర్బార్)**

తెలంగాణా సిద్ధాంతకర్తగా పేరు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయ శంకర్ 91వ జయంతి వేడుకలు పురష్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని , తెలంగాణ ఉద్యమ సిదంతా కర్త అని,వారి ఉద్యమ స్ఫూర్తి, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , జిల్లా అధికారులు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**దండేపల్లి, ఆగస్టు 6(ప్రజా దర్బార్) :**

ఈ నెల 9 న మండల కేంద్రంలో నిర్వహించే ప్రపంచ అదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అదివాసీ సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్ కోరారు. దండేపల్లి మండల కేంద్రంలో అదివాసీ సంఘాల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ అదివాసీ దినోత్సవాన్ని మండలంలోని అదివాసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పద్మల్ పురి కాకో ఆలయ కమిటీ చైర్మన్ కుడిమెత సోము,అదివాసీ సేన మండల అధ్యక్షుడు అత్రం జలపతి,ఉపాధ్యక్షుడు కొమురం అనంత్,నాయకులు సోయం కిషన్,అత్రం బాదు,కొమురం విక్రమ్,రామ్ పటేల్,మారినేని ఎల్లయ్య,సిడాం భగవంత్ రావు,కుర్సింగ సుధాకర్, పెంద్రం రాజేష్ పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ ప్రధాత జయశంకర్



**దండేపల్లి, ఆగష్టు 6(ప్రజా దర్బార్) :**

తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అఖిల భారత విశ్వకర్మ మహాసభ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ట వెంకటేష్ అన్నారు. అచార్య జయ శంకర్ 91 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అచార్య జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదన్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని, తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచలంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ, రాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి గౌడ్, సంఘం గౌరవ సలహాదారు మోదం పురం వెంకటేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నూతల శ్రీకాంత్ చారి ,ఇనుగుర్తి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ,కట్ట శ్రీధర్ చారి ,నాయకులు అరుణ్ చారి, వేమునూరు సత్యనారాయణ, వేమునూరు తిరుపతి, చింతల బ్రహ్మం, బొంపల్లి సత్తయ్య, వేమునూరు దేవయ్య, తిరుపతి పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**చిత్రపటానికి పూలమాలలు వేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ కామారెడ్డి జిల్లా**

**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఆగస్టు 06**

తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చెలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శక నిలిచారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర మలుపు- పట్టింపులేని అధికారులు



**జిన్నారం, ఆగస్టు 6 (ప్రజాదర్బార్)**

ప్రమాదకరమైన మూలమలుపును అధికారులు పట్టించుకొని సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో ప్రధాన రహదారి మూలమలుపు ప్రమాదకరంగా మారింది. మూలపలుపువద్ద వాహనాలు చాలా వేగంగా వెళుతున్నయని, గతంలో చాలా ప్రమాదాలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద మలుపుకు తోడు రోడ్డుపై మురుగు నీరు కూడా పారుతోంది. దీనితో మలుపు వద్ద ఇసుక పేరుకుపోయి వాహనదారులు జారిపడిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై వస్తున్న మురుగు నీటిని రాకుండచేయలని స్థానికులు అన్నారు. రోడ్డు పై పేరుకు పోయిన ఇసుకను తోలగించి, రోడ్డు పై స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రేసును మట్టికరిపిస్తాం

- ఇదే ఊపుతో కార్యకర్తలను గెలిపిస్తాం..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి..



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు06(ప్రజాదర్బార్):** రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి మంచి ఆధరణ లభిస్తోందని, ఇదే జోరును కొనసాగించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రేసును మట్టి కరిపిస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు పర్యటన విజయవంతం చేసిన పెద్దపల్లి జిల్లా కార్యకర్తలు, నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఓటమిని ముందే గుర్తించిన కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి జంకుతోందని ఎద్దేవా చేశారు. బిసి రిజర్వేషన్ పేరుతో చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలకు చరమగీతం పాడుతామని స్పష్టం చేశారు. ఎంపిటీసి జడ్పిటీసి, సర్పంచ్, మున్సిపాలిటీ, సింగిల్ విండో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు. నల్లా మనోహరరెడ్డి చేరిక బిజెపికి అదనపు బలమన్న ఆయన, కాంగ్రెస్, బిఆర్ఎస్, తదితర పార్టీలకు చెందిన మరింత మంది బిజెపిలోకి రావడానికి సిద్దంగా ఉన్నారని సంజీవరెడ్డి ప్రకటించారు.

## తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ :

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**యాదాద్రి(భువనగిరి) ఆగస్టు 06 (ప్రజాదర్బార్)** తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించకుని వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని, వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ అన్నారు. తెలంగాణ ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ. అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఏవోజగన్మోహన్ ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి సాహితి, యస్ సి కార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్, బీసీ సంఘం నాయకులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల సదస్సును విజయవంతం చేయాలి



**హుజూర్నగర్ ఆగస్టు 6 ప్రజా దర్బార్** మేళ్లచెరువు. చింతలపాలెం. సిపిఎం ఉమ్మడి మండల కమిటీ సమావేశం గుండు సైదులు అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశంలో. సిపిఎం. మండల కార్యదర్శి వట్టేపు సైదులు మాట్లాడుతూ ఈనెల 8న సూర్యాపేటలో జరుగు సిపిఎం. ప్రజాసంఘాల జిల్లా వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు.బద్దల సైదులు ఎం ఆనంద్. ఉప్పలమ్మ. బి శీను. వేముల భూలక్ష్మి. బాణావతి మస్తాన్. ఎ.అశోక్. బి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం ప్రొఫెసర్ జయశంకర్ సేవలు ఎనలేనివి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 06 (ప్రజాదర్బార్):** తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు పెనలేని వారిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుకలులి అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, హాజరయి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ నరసింహస్వామి, ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ కిరణ్, డీవిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీహెచ్ఎస్ఓ మరియన్న, మత్స్య శాఖ అధికారి వీరన్న, మైనింగ్ అధికారి వెంకట రమణ, యూత్ వెల్ఫర్ అధికారిని జ్యోతి, సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా దర్బార్):** తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో అలుపెరుగని పోరాటం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి స్థానికులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో ఆచార్య జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించి వీరోచిత పోరాటం చేశారని కొనియాడారు. ఆచార్య జయశంకర్ సార్ చూపిన మార్గంలో నాటి, నేటితరం పయనించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. ఆచార్య జయశంకర్ సార్ చూపిన మార్గంలో అందరూ ముందుకు సాగుతూ ఆయన ఆశయాలు అమలయ్యేలా చూడాలని ఆయన కోరారు. దేశం కోసం, రాష్ట్రం కోసం, ప్రజాహితం కోసం పనిచేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని తమ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు.

**మహనీయుల అడుగుజాడల్లో..**

మహనీయుల త్యాగాలు, వారి సేవలను కొనియాడుతూ నేటి



తరానికి తెలియజెప్పేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ అహర్నిశలు కృషి చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మహనీయుల అడుగుజాడల్లో పయనిస్తూ తమ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. అందరికీ నాణ్యమైన విద్య, పచ్చదనం పెంపొందించుట, పరిశుభ్రత, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, రాంరెడ్డి, అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య దివిటీని వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్

**మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**




**కొత్తూరు, ఆగస్టు 6 (ప్రజా దర్బార్):** ప్రజలలో చైతన్య దిమిటిని వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కొత్తూరు మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ బాలాజీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లావణ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తి



చూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదని గుర్తు చేశారు. సమస్త వనరుల సిరుల మాగాణమైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించారని అన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ గారికి మార్గదర్శిగా సమస్త తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయం అని పేర్కొన్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్



జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ గారు, కౌన్సిలర్ సోమ్లా నాయక్, నాయకులు పీర్లగూడెం గోపాల్ గౌడ్, జండాగూడెం శ్రీనివాస్ గౌడ్ , బ్యాగరి యాదయ్య, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**- తహసిల్దార్ కార్యాలయంలో.**

కొత్తూరు తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ జంగయ్య ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, రాంబాబు, సీనియర్ అసిస్టెంట్, కవిత తో పాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి 71వ జన్మదిన వేడుకలు



**ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 06(ప్రజాదర్బార్):** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి 71వ జన్మదిన వేడుకలు ఘనంగా పార్టీ కార్యకర్తలు నిర్వహించారు ఈ సందర్భంగా ముధోల్ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆయేషా అఫ్రోజ్ ఖాన్ కేక్ కట్ చేసి ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను అర్థం చేసుకుంటూ, సేవాధర్మాన్ని నిబద్ధతగా కొనసాగిస్తూ, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న విధానం ప్రశంసనీయం అని కొనియాడారు. ముధోల్ మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ ప్రజా నాయకులు కీ శే. గడ్డిగారి గాడ్డెన్న కాకా గారు కలిగిన (ఉన్నత ఆశయాలు), సామాజిక సంక్షేమం పట్ల వారి తపన, నిరుపేదల పట్ల చూపిన సానుభూతి %-% ఇవన్నీ మీరు వారసత్వంగా స్వీకరించి ప్రజల సేవలో నిత్యం కొనసాగుతున్న విధానం స్ఫూర్తిదాయకం అనీ అన్నారు. ఈ సందర్భంగా ముధోల్ మండల బ్రహ్మంగావ్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కష్టాల్లో ఉన్నవారికి అండగా, అవసరమున్న చోట ముందుండి నిలిచే మీ వ్యక్తిత్వం ప్రజలకు భరోసానిస్తుందనీ, మీ నాయకత్వం, వినయంగా ప్రజలతో మమేకమయ్యే తత్వం, ప్రజల శ్రేయస్సు కోసం మీరు తీసుకుంటున్న చర్యలు, యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నాయనీ ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముధోల్ మాజీ ఎంపిటీసీ పోతన్న యాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేక రోజున, మీ ఆరోగ్యం, ఆయుష్షు, ఆనందం సమృద్ధిగా ఉండాలని



కోరుకుంటూ.. మీ ఆశయాలు మరింత విస్తరించాలని, ప్రజలకు ఇంకా విశాలంగా సేవ చేసే శక్తి మీకు భగవంతుడు కలిగించాలని కోరారు. ఈ సందర్భంగా ముధోల్ మాజీ ఎంపిపీ ఇజాస్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల పట్ల మీరు చూపిస్తున్న ఆధార అభిమానాలు స్థిరస్థాయిగా ఉండాలని భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు కలిగించి నిరంతరం ప్రజాసేవలో అంకితం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ జడ్పిటిసి సురేందర్ రెడ్డి, ముధోల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆయేషా అఫ్రోజ్ ఖాన్, ముధోల్ మండలం లోని బ్రహ్మనగావ్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, ముధోల్ మాజీ ఎంపిటీసీ సరళ శ్రీనివాస్ గౌడ్, ముధోల్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మక్దూం, ముధోల్ మాజీ ఎంపిటీసీ పోతన్న యాదవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముధోల్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరిపెడలో ఎన్డీఆర్ఎఫ్ బృందం పరిశీలన



**మరిపెడ ప్రజా దర్బార్ ఆగస్టు 6:-** జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్ డి ఆర్ ఎఫ్ ) బృందం బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో బాలి ధర్మారం, సీతారాం నాయక్ తండ పురుషోత్తమాయగూడెం బ్రిడ్జిని పరిశీలించి ముంపు పరివాహ గ్రామంలో బృందం పరిశీలించారు . ఈ బృందం పర్యటించి వరద సమయంలో అనుసరించాల్సిన చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) తెలంగాణలో పర్యటించి, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, బృందం వరదలలో చిక్కుకున్న వారిని రక్షించడానికి మరియు సహాయక సామగ్రిని పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపింది. వర్షాకాలంలో వరదలు సంభవించే అవకాశం ఉన్నందున, జిల్లాలో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని నిర్ధారించారు.

లోతట్టు ప్రాంతాల్లో వరదలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అన్నారు. ఈ బృందంతో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆర్ ఐ శరత్ చంద్ర గౌడ్ ఎంపీ ఓ సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

# భాగ్యనగర్ తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా
- అమ్మ పాలు అమృతం లాంటిది
- అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి





**వైరా/కారేపల్లి ప్రజాదర్బర్ ఆగస్టు 6** ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా సింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండా సెక్టర్లో బుధవారం పోలంపల్లి కాలనీ అంగన్ వాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు పట్టించాలన్నారు. 6 నెలల వయస్సు వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని అన్నారు. తల్లి పాలపై అపోహాలకు లోను కావద్దన్నారు. తల్లి పాలు అమృతమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ శ్రీనివాస్, అంగన్వాడీ కార్యకర్త ఆర్ అనంతలక్ష్మి, ఆశ వర్కర్ సరోజ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్**



**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం, అల్గునూర్ గ్రామంలోని అక్షర పాఠశాలలో 'సైబర్ జాగృతి దివాస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సదన్ కుమార్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సీఐ సదన్ కుమార్ మాటాడారు పెట్టుబడులు, క్రెడిట్ కార్డులు, లోన్ యాప్‌లకు సంబంధించిన మోసాల గురించి వివరించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలో విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎండి ఎస్ఐ శ్రీకాంత్, అక్షర పాఠశాల ప్రిన్సిపల్ విజయ భారతి, ఇతర ఉపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా జయశంకర్ జయంతి వేడుకలు




**హుజూర్నగర్ ఆగస్టు 6 ప్రజా దర్బార్** హుజూర్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జయశంకర్ చిత్రపటాన్ని ఇన్చార్జి ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్ బ్రహ్మచారి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ జయశంకర్ ఉన్నతమైన సేవ తెలంగాణ కోసం పోరాడిన తత్వాన్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల తెలుగు ఉపాధ్యాయుడు మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జయశంకర్ పాత్ర నాయకత్వ లక్షణాలు వివరించారు. నీళ్ల నిధులు నియామకాల వలన తెలంగాణ ప్రాంతం వెనుకబాటుతనాన్ని వివరించారు దానికోసం పోరాడిన మేధావులలో జయశంకర్ ప్రస్తావన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పవిత్రోత్సవాలు



**దండేపల్లి, ఆగష్టు 6(ప్రజా దర్బార్) :** దండేపల్లి మండలం గూడెం గ్రామంలో వెలసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు కొన సాగుతున్నాయి. ఆలయ పవిత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు పంచసూక్త పరివార హోమము, గాయత్రి హోమములు, మూల మంత్ర హోమములు, శ్రీ స్వామి వారికి పవిత్రారోహణము, నిత్య పూర్ణహుతి,బలి హరణము, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ పూజలను యజ్ఞాచార్యులు అభిరామచార్యుల అధ్వర్యంలో ముఖ్య అర్చకులు గోవర్ధన రఘుస్వామి, వేదపండితులు డి.నారాయణ శర్మ, జి. భరత్ శర్మ, అర్చకులు జి. సంపత్ స్వామి జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం మెడలు వంచుతాం.. బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**కొత్తూరు, ఆగష్టు 6 ( ప్రజా దర్బార్):** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెడలు వంచైనా సరే బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని టిపిసిసి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏర్పాటు చేసిన జంతర్ మంతర్ వద్ద ధర్నాలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా 42 శాతం బీసీల రిజర్వేషన్ పై వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఆయా తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు సైతం ఢిల్లీలో ధర్నాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 42 శాతం బీసీల రిజర్వేషన్ల పరిమితిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటి నుంచో వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో పోరాటం చేసి బిసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా రాష్ట్ర ప్రభుత్వాల నుండి మద్దతు వస్తుంది అని అన్నారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోరాటం చేసి కేంద్రం మెడలు వంచైన బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## 75శాతం సబ్సిడీతో పశుగ్రాస గడ్డి విత్తనాలు

### జిల్లా పశు వైద్యాధికారి సదానందం



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఆగస్టు06(ప్రజాదర్బార్)** పాడి రైతులు తమ భూములలో పశుగ్రాసం సాగు చేయడం కోసం పశుసంవర్ధక శాఖ ద్వారా 75శాతం సబ్సిడీ పై మేలుజాతి హైబ్రీడ్ గడ్డి విత్తనాలు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి సదానందం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 5 కేజీల మినీకిట్స్ పూర్తి ధర రూ.500 కాగా సబ్సిడీ రూ.375 పోను, రైతులు చెల్లించ వలసిన ధర రూ.125 మాత్రమే అన్నారు.పశువుల మేత కోసం పశుగ్రాస భూములు తక్కువ అయిన ఈ రోజులలో పాడి రైతులు తనకున్న కొద్దిపాటి భూమిలోనే సంవత్సరం పొడుగునా గడ్డి అందుబాటులో ఉంచుకొని అధికంగా గడ్డి ఉత్పత్తి పొంది అధికంగా పాలు ఉత్పత్తి చేసుకొని రైతులు ఆర్థికంగా ఆరోగ్యంగా లాభాలు పొందవచ్చు.

## ఇసుక క్వారీలో పని కల్పించాలని గ్రామస్తులు నిరసన



**హుజురాబాద్ /వీణవంక ప్రతినిధి, ఆగష్టు 6 (ప్రజా దర్బార్):** వీణవంక మండలం కొండపాక ఇసుక క్వారీలో తమకు పని కల్పించాలని కొనసాగుతున్న హిమ్మత్ నగర్ గ్రామస్తుల నిరసనలు. 27 రోజులుగా కొనసాగుతున్న నిరాహారదీక్షలు, నేడు ఇండ్లకు తాళాలు వేసి వంట వార్పులతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు.



# బస్ స్టాప్స్ భవనాలు "ఆదిత్య న్యూరో"ప్రకటనలకు నిలయాలు




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఆగస్టు06(ప్రజాదర్బార్)** ఏదైనా వ్యాపారం బాగా సాగాలంటే పబ్లిసిటీ ముఖ్యం.అందరికి తెలిసేలా పబ్లిసిటీ చేస్తే వ్యాపారాలు మూడు కాయలు ఆరు పువ్వులుగా సాగుతుంది.ఆ పబ్లిసిటీ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలి.కానీ ప్రస్తుతం కొందరు దానిని ఎం పట్టించుకోవడం లేదు.రోజు రోజుకు పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా గల్లీగల్లీలో వ్యాపార,వైద్య,ప్రైవేట్ వివిధ సంస్థలు వెలుస్తున్నాయి.వీటి పబ్లిసిటీ కోసం సంస్థల యాజమాన్యం ఇష్టారాజ్యంగా అడ్వార్టైజ్ మెంట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు.ఎలాంటి వ్యాపార ప్రకటనలు వేసిన ప్రభుత్వ అనుమతులు తప్పని సరి అనే నిబంధనలు ఉన్నప్పటికీ వారిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఇష్టారాజ్యంగా ఆయా సంస్థల ప్రకటనలు దర్శనం ఇస్తున్నాయి.ముఖ్యంగా ప్రభుత్వమునకు సంబంధించిన గోడలకు సైతం ప్రకటనలు రాస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ప్రకటనలకు హద్దు అదుపు లేకుండా పోయిందని స్థానికులు అంటున్నారు.ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రకటనలు రాస్తున్నారు.ఖాళీ ప్రదేశాలు కంట పడితే చాలు ప్రకటనలతో నింపేస్తున్నారు.ముఖ్యంగా ఆయా ప్రదేశాల్లో ఉన్న బస్ స్టాప్ లలో ఆదిత్య న్యూరో హాస్పిటల్స్ అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో యాడ్స్ వేశారు.ప్రయాణికులకు ఇదేందిరా బాబు ఎక్కడ చూసినా ఇదే అనే తార స్థాయికి వచ్చింది.ఎలాంటి అనుమతులు లేకుండా యాడ్స్ వేశారని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.వికారాబాద్ జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న దాదాపు అన్ని బస్ స్టాప్ లలో ఇదే తంతు కొనసాగుతుంది.అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అనుమతులు లేకుండా యాడ్స్ వేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ ను వివరణ కోరగా బస్ స్టాప్స్ లలో నిబంధనలకు విరుద్ధంగా యాడ్స్ రాయడం సమంజసం కాదు.చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.అనుమతులు తప్పని సరిగా తీసుకున్న తరువాతే ఏదైనా యాడ్స్ వేసుకోవాలి.




# పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి పై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,ఆగస్టు 6(ప్రజాదర్బార్, ప్రతినిధి)** విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలన్నారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామ ప్రభుత్వ జడ్పీ హై స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించి, విద్యార్థుల హాజరుతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి పాఠాలు చదివించడంతో పాటు లెక్కలు చేయించారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుంచే పకడ్బందీగా సన్నద్ధమవాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన భారతదేశ భౌగోళిక పటాన్ని పరిశీలించి మెచ్చుకున్న కలెక్టర్, ప్రతి పాఠశాలలో ఇలాంటి పటాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలన్నారు. వంటకు కట్టెల పొయ్యి బదులుగా ఎల్పీజీ వాడాలని సూచించారు. వంటగది, డైనింగ్ హాల్, నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థిని అక్షయ కలెక్టర్ ఫోటో ఆధారంగా గీసిన బొమ్మను అందించగా, కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.





అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోసిన కలెక్టర్, వాటి సంరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమన్నారు. కిచెన్ గార్డెన్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కూరగాయల విత్తనాలను నాటారు. అక్కడ పండే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రక్షా బంధన్

### ముఖ్య అతిథిగా హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

### రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని చాటిన బ్రహ్మ కుమారీస్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా దర్బార్):** అహింసను పారదోలి ప్రజల్లో సోదరభావాన్ని నింపేందుకు రక్షాబంధన్ ఎంతగానో దోహదపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట శాఖ కార్యాలయంలో రక్షాబంధన్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ ను పురస్కరించుకొని అనాథ పిల్లలు, వివిధ నేరాలు చేసి జైళ్లల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు రాఖీలు కడుపు వారిలో పరివర్తన తీసుకువచ్చేందుకు కృషి చేయడం



అభినందనీయమని అన్నారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు నిర్వాహకులు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో బెహన్ బీకే.మహాదేవి, బీకే.జయ, బీకే.అనసూయ, ఆత్మీయులు బీకే.నరేందర్, బీకే.వెంకటేష్, రాఘునాథ్, ప్రభులింగం, బీకే.ప్రీతి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సల్ల వెంకటేష్, నర్సింహనాయుడు, శివరాజ్, నర్సింహ, ఎం.సంతోష్, జె.కె.అనిల్, కృష్ణయాదవ్, వై.సంతోష్, ఎం.నందుకుమార్, రాజప్ప గౌడ్, అశోక్, నర్సింహ, రుద్రారెడ్డి, చామకూర నగేష్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్



**చేవెళ్ల, ఆగస్ట్ 06(ప్రజాదర్బార్):** తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం ప్రొఫెసర్ జయశంకర్ చేశారని,చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మున్సిపల్ లో బుధవారం అయన 91 జయంతిని పురస్కరించుకొని అయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించేలా చేశారని కొనియాడారు. ఆయన తెలంగాణ జాతిపితగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలంగాణ ఉద్యమ పితామహుడని కొనియాడారు.అనంతరం ఈ కార్యక్రమం ఛన్వెళ్ళి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, శేఖర్ చారి, ఆనంద్ చారి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్





**నిజామాబాద్ ఆగస్టు 06 ప్రజాదర్బార్ ప్రతినిధి :** నగరంలోని పోచమ్మ గల్లీ రవితేజ యూత్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మట్టి గణపతి విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పెరుగుతున్న కాలుష్యన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణపతిని పూజించాలని అన్నారు. 54 అడుగులతో తెలంగాణలో అతిపెద్ద మట్టి గణపతి నిర్మిస్తు ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్ సొసైటీని అభినదించారు. బ్రిటిష్ పరిపాలనలో భారతీయులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మొదలైన గణేష్ నవరాత్రులు నేడు హిందువులు జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగగా చిన్న, పెద్ద అందరూ కలిసి జరుపుకోవడం హిందూ ధర్మానికి నిదర్శనం.గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందువులు ఉత్సాహంగా నియమ,నిష్టలతో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాదన్న గారి విట్టల్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షులు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, మాయావర్ సాయిరాం, ఆనంద్, పవన్, పల్నాటి కార్తీక్, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 06, ప్రజాదర్బార్ ప్రతినిధి:** జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప విద్యా వేత్త ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి పురస్కరించకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డి.పి.ఆర్.ఓ., వి.శ్రీధర్, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఎడి మైనింగ్ క్రాంతి కుమార్ కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## ఆయన జీవితం తెలంగాణ ఉద్యమానికి అంకితం

### ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

### విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షురాలు కంకణాల మహేశ్వరి



**వికారాబాద్ జిల్లాప్రతినిధి,ఆగస్టు06(ప్రజాదర్బార్)** తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని విశ్వబ్రాహ్మణ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు కంకణాల మహేశ్వరి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని, తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త అని, వారి ఉద్యమ స్ఫూర్తిని సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పురుషోత్తం చారి, కంకణాల ప్రకాష్ చారి, వేణు చారి, శ్రీనివాస్ చారి, వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

## పలు గ్రామాల అంగన్వాడి కేంద్రాల్లో వారోత్సవాలు




**చిట్యాల ఆగస్టు 06 (ప్రజాదర్బార్)**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, వట్టిమర్తి,గుండ్రాంపల్లి, వెలిమినేడు,చిన్న కాపర్తి,ఎలికట్టె గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యం లో పలు అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నకిరేకంటి సునీత మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యత,తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తల్లిపాలతో బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని బిడ్డ శరీరానికి, మెదడుకి కూడా పోషణను ఇస్తుందన్నారు.తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని అందుకే బిడ్డ పుట్టిన అరగంటలో ముర్రుపాలు పట్టించాలని 6నెలల వరకు తల్లిపాలనే ఇవ్వాలని 7వ నెల నుండి తల్లిపాలు ఇస్తూనే అదనపు ఆహారం అందివ్వాలని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అపరిశుభ్రత వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం హేమలత, ఉపాధ్యాయురాలు సరస్వతి, ఏఎన్ఎంలు స్వరాజ్యం, నాగరాణి, విజయ,మల్లేశ్వరి,హేమలత, శ్రీలత, స్వరాజ్యం,నాగమణి, సరస్వతి, ఎం సాయి వాణి,రిబ్కా అంగన్వాడీ టీచర్లు లక్ష్మమ్మ, జంగమ్మ, ఇంధీర, అంజమ్మ, కళమ్మ, లలిత, ధనమ్మ, రేణుక, అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి,నాగేంద్రమ్మ, విజయలక్ష్మి,లింగమ్మ, హేమలత, ఇందిర, అరుణ,మంగమ్మ,సరిత, ఆశా వర్కర్లు, పద్మ,పుష్పలత పాల్గొన్నారు.

## ఎల్కపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (7ఆగష్టు ):**

పెంచికల్ పేట్ మండలం లోని ఎల్కపల్లి అంగన్వాడీ కేంద్రం లో బుధవారం రోజు సూపర్వైజర్ ఎస్కె హసీనా ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమంతాలు, అక్షభ్యాసం, అన్నప్రాసన, వెల్ బేబీ షో,



కార్యక్రమలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ పుష్పలత,ఎంపీడీఓ ఆల్బర్ట్ మరియు ఏఎన్ఎంలు చంద్రకళ,శ్రీలత, శకుంతల, సరోజ, సుమిత్ర పాల్గొన్నారు.

## కిష్టాపురంలో తల్లిపాల వారోత్సవాలు

**మునుగోడు ఆగస్టు 06 (ప్రజాదర్బార్)**

మునుగోడు మండలం కిష్టాపురం గ్రామ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తాయని బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు ఒక వరంగా పనిచేస్తాయని తల్లులకు చెప్పారు.తల్లిపాలలు ఎన్నో పోషక విలువలు కలిగి ఉంటాయని పోత పాల కంటే తల్లిపాలు తాగితే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో రోగనిరోధక శక్తితో పెరుగుతారని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ మంజుల, సుజాత ఏఎన్ఎం పద్మ ,రాధ ఆశా కార్యకర్త ధనలక్ష్మి గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**ఘనంగా ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు**

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్**

**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ, తెలంగాణ భావజాల వ్యాప్తికి ప్రొఫెసర్ జయశంకర్ తమ జీవితాన్ని ధారపోశారని కలెక్టర్ కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ స్వామి వారి దగ్గర శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ గౌడ్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సువర్ణ రాజ్, టీఎన్జీవో అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు:**
జిల్లా కలెక్టర్ విజయేంద్ర భోగి తమ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రూపకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. కలెక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# తెలంగాణ ఏర్పాటులో జయశంకర్ సార్ కీలక భూమిక



**కోదాడ,ఆగష్టు06(ప్రజాదర్బార్):**

కోదాడ పట్టణంలోని కె.ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం సమరం సాగిస్తూ, ఆంధ్ర వలస పాలనను అంతం చేసే దిశగా తెలంగాణ వాదాన్ని ప్రతి ఒక్కరిలో కలిగిస్తూ, మారుతున్న తరానికి మార్గం చూపుతూ, మలిదశ పోరాటానికి పునాదయ్యారని అన్నారు. తెలంగాణ కోసం జరిగిన మూడు దశల పోరాటాలలో జయశంకర్ సార్ కీలక భూమిక అన్నారు. సిద్ధాంతకర్తగా, విషయ విశ్లేషకునిగా, ఆచార్యునిగా అనేక మందిని ఆలోచింపచేస్తూ తెలంగాణ సాధన కోసమే తన జీవితాన్ని అర్పించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఆవశ్యకతను వివరిస్తూ అనేక రచనలు చేసి, తెలంగాణ మేధావులను చైతన్యపరిచారని ఆయన అన్నారు. జయశంకర్ సార్ మార్గంలో అందరూ పయనించి సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరాధార నిందలు వేసి నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయలేరు

**కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ**




**కోదాడ,ఆగష్టు06(ప్రజాదర్బార్):**

నిరాధార నిందలు వేసి నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకునే చౌకబారు ప్రయత్నాలు మానుకుని, హుందాతనాన్ని నిలుపుకోవాలి అని కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు.వ్యక్తిగతంగా తనపై, కళాశాల, వ్యాపార లావాదేవీలపై కొంతమంది వ్యక్తులు పనిగట్టుకొని చేస్తున్న ఆరోపణలపై బుధవారం కిట్స్ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కళాశాల అభివృద్ధిని ఓర్వలేకనే తనపై ఆరోపణలు చేస్తున్నారని,కొంత మంది వ్యక్తులు మొదట ఈ కళాశాల ఏర్పాటు చేశారని అప్పుడు లేని నిబంధనలు నేను 15 సంవత్సరాలుగా ఈ కళాశాల తీసుకున్న తర్వాత ఏదో నేను తప్పుడు డాక్యుమెంట్లు పెట్టి కళాశాల ఏర్పాటు చేసినట్టు ఆరోపణలు సరికావన్నారు.వారికి నా వ్యక్తిగతంగా ఆర్థికంగా ఎంతో సహాయం చేశానని, అయినా మానవత్వం లేకుండా నన్ను బెదిరింపులకు గురి చేస్తూ,నా కుటుంబానికి వారు చేస్తున్న ద్రోహాన్ని చూడలేకపోతున్నానని అన్నారు.వారు నా కుటుంబాన్ని అంతం చేయాలని ఉద్దేశంతో కొన్ని రోజుల క్రితం మా కుటుంబం పై దాడి కూడా చేశారని దీనిపై పోలీసులు తక్కువ సెక్షన్ లతో కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా నా వ్యాపార లావాదేవీలలో ఎవరినైనా మోసం చేసినట్లు ఉంటే వారితో నేను చర్చలకు సిద్ధమని గురువారం,శుక్రవారం ఈ రెండు రోజులు వారితో చర్చించడానికి కోదాడ లోని నా యొక్క కనకదుర్గ రైస్ మిల్లువద్ద మా కుటుంబంతో సహా ఉంటామని, నాది తప్పు అని తేలితే ఎటువంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**నవాబ్ పేట మండలం**

**పెనుమనుగండ్ల గ్రామంలో**

**అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసిన కలెక్టర్**



**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం నవ పేట మండలం గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేశారు. మొట్టమొదట కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారు. ఎంతమంది హాజరు అయ్యారు. అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 29 మంది పిల్లలకు గాను 19 మంది పిల్లలు హాజరయ్యారని సి.డి.పి.ఓ వివరించారు. అంగన్వాడి కేంద్రంలో ముందుగా పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు రోజు ఎంతమంది వస్తారు అని ప్రశ్నించారు. మొత్తం 29 మంది పిల్లలు ఉన్నారని, కానీ ఈరోజు 19 మంది వచ్చారని చెప్పారు. అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం గుడ్డు బిరియాని, పప్పు అందించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రంలో బ్యాంకు రెగ్యులేటర్, టాయిలెట్ రిపేర్ చేసి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని సూచించారు. ఇకముందు ఎలాంటి పొరపాట్లు దొరలకుండా మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని సూచించారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు నేర్పించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చిత్త నెలకొని ఉండడంతో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల లో లైబ్రరీని పరిశీలించారు. లైబ్రరీలో స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. లైబ్రరీని విద్యార్థులు వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ కు తవ్విన గుంట గమనించి పూడ్చి వేయాలని ఆదేశించారు. మూడవ తరగతి గదిలోకి ప్రవేశించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగశాలలను పరిశీలించారు. ఇంటర్మీడియట్ రెండవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. కళాశాలలో కావలసిన సదుపాయాలు, ఫ్యాన్లు, లైట్లు, విద్యుత్, టాయిలెట్ సౌకర్య నిర్మాణం, కంప్యూటర్లకు, టేబుల్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో జయరాం నాయక్, ఎం.పీ.ఓ నసీర్ అహ్మద్, డిప్యూటీ తాసిల్దార్ సువర్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గాయత్రి, ఏ.పీ.ఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఆగస్టు 06**

కామారెడ్డి జిల్లాలో గౌరవనీయులు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవ సమావేశము ను జిల్లా అధికారులతో నిర్వహించడం జరిగింది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ%శీ% 2025 సంవత్సరంకుగాను ఈ నెల ఆగస్టు 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి జాతీయ నులిపురుగుల దినోత్సవం నాడు అనగా ఆగస్టు 11వ తేదీన కామారెడ్డి జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని మరియు వారి తల్లిదండ్రులు 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని, నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని ఇట్టి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.

# జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**

జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అడ్ హక్ కమిటీ సభ్యుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు క్రియాశీలకంగా పనిచేసే ప్రతి సభ్యుడు 100 మంది సభ్యులను చేర్పించి సొసైటీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. త్వరలో 10 మంది సభ్యులు జిల్లా మేనేజింగ్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, అన్ని రంగాల వారిని సభ్యులుగా నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా 5 గురు సభ్యులతో అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అడ్ హక్ కమిటీ సభ్యులు, పర్యవేక్షకులు జితేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తల్లిపాలలో పోషకాలు అధికం



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**

తల్లిపాలలో పోషకాలు అధికంగా ఉంటాయని పంచాయతీ కార్యదర్శి పి. హరీష్ అన్నారు.బుధవారం మండలంలోని గుండి గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చే ముర్రుపాలను పిల్లలకు పట్టించాలన్నారు. బిడ్డ పుట్టినప్పటినుంచి సక్రమంగా టీకాలు వేయిస్తూ వారి ఆరోగ్యానికి భద్రత కల్పించాలని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కవిత, అంగన్వాడి కేంద్రాల టీచర్లు పద్మ, పెంటుబాయి, విజయలక్ష్మి, ఏఎన్ఎం సంగీత, ఆశా వర్కర్ దేవి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ స్ఫూర్తిదాయకం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే**

**ఇల్లందు, ఆగస్టు6( ప్రజా దర్బార్):**

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్, రాష్ట్ర నాయకురాలు తుల ఉమా, సుమిత్రనాంద్ తానోబ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జయశంకర్ సార్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ భవన్ లో జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు స్థానిక విలేకరులకు బిఆర్ఎస్ నేతలు తెలిపారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ ఆగస్టు 06: ప్రజా దర్బార్ ప్రతినిధి:** నగరంలోని కంటేశ్వర్ లో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఆయన జన్మదిన సందర్భంగా హ్యూమన్ రైట్స్ జిల్లా ఇన్చార్జి కుల్దీప్ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుల్దీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన త్యాగం ఎన్నటికీ మరువలేనిది అని, తెలంగాణకు పూలబాట వేసిన వ్యక్తి అని ప్రతి ఒక్కరు ఆయన స్మరించుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, మురళి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి సందర్భంగా మున్సిపల్ సిబ్బంది నివాళులు



**మందమర్రి టౌన్, ఆగస్టు 6( ప్రజా దర్బార్):** ఆచార్య జయశంకర్ జయంతి సందర్భన్ని పురస్కరించుకొని మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షకు ప్రపంచానికి చాటిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని, స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు, స్వరాష్ట్ర స్ఫూర్తి ప్రదాత అని, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారని, 1969 తెలంగాణ ఉద్యమంలోనూ అంతకుముందు నాన్ మల్కీ ఉద్యమంలోనూ, సాంబార్-ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమం లో పాల్గొన్నారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకతకపై పలు పుస్తకాలు రచించరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుతో పాటు ఇతర మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్

### విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఘనంగా జయంతి



**మేడిపల్లి,ఆగస్టు06(ప్రజాదర్బార్) :** తెలంగాణ ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అన్నోజు కృష్ణచారి అన్నారు.జయశంకర్ జయంతి సందర్బంగా బుధవారం సంఘం కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించి స్మరించుకున్నారు.ఈ సందర్బంగా కృష్ణచారి మాట్లాడుతూ తొలిదశ ఉద్యమానికి ఊపిరినిచ్చి మలిదశ ఉద్యమానికి మార్గదర్శిగా మారి స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సిద్దిస్తే మనం అనుభవించే ఫలితాలను ముందే చెప్పి మనలో ఐక్యమత్యాన్ని చాటిన గొప్ప వ్యక్తని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలకనగర్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు సీతారాములు,చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,కొండల రెడ్డి నరసింహా చారి,జిల్లా కోశాధికారి దేవరకొండ పుల్లయ్య చారి,కొండోజు అశోక్ చారి,మరోజు లక్ష్మీనారాయణ,గొట్టిముక్కల లోకేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**జిన్నారం, ఆగస్టు 6 (ప్రజాదర్బార్)** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ అధికారి దేవదాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం చేశారని ఆయన అన్నారు. తెలంగాణ మలిదశ పోరాటంలో ఉద్యమానికి దిశా నిర్దేశం చేసి కీలక పాత్ర పోషించారనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, రెవెన్యూ ఆఫీసర్ పి నర్సింలు, ఎన్ కిష్టయ్య, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## పాఠశాల పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం నాణ్యత, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పాఠశాలలలో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల కు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, కట్టెల పొయ్యి కాకుండా గ్యాస్ పొయ్యిపై ఆహారాన్ని తయారు చేయాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగత విద్యార్థులతో విద్యాభ్యాసనపై మాట్లాడి వారి పఠన సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా ప్రతిరోజు పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టులలో వెనుకబడిన వారిని గుర్తించి వార్షిక పరీక్షలకు ఇప్పటి నుండి సన్నద్ధం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత శిక్షణ కార్యక్రమం

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (7ఆగష్టు ):** భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉట్నూరు వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏంఈఓ కార్యాలయంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసిందని ఎంపీడీఓ ఆల్బర్ట్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధి హామీలో వందరోజుల పనిలో భాగంగా



వంద రోజులు పూర్తి చేసి ఆసక్తి గల కుటుంబ సభ్యులకు ఆరు రోజులు జనరల్ ఎంటర్ ప్రిన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో వ్యాపారం పెంపొందించే శిక్షణ ఇవ్వడం జరిగిందని ఉపాధి హామీ పనులతో కాకుండా వారి కుటుంబాలకు వ్యాపార పరంగా కూడా అభివృద్ధి కావాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ పథకం ఉన్నతిలో భాగంగా అభ్యర్థులకు ఒక బ్యాచ్ కి 25 చొప్పున రెండు బ్యాచ్లుగా మొత్తం 50 మందికి అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడంతోపాటు సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగిందని ఈ శిక్షణ ను సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎంపీడీవో



ఆల్బర్ట్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఏ ఆఫీస్ హెచ్ఆర్ మేనేజర్ మల్లేష్ ,ఏపీవో సతీష్, ఏపీఎం అశోక్ డిఆర్పి ఆనంద్ మరియు ఎస్బిఐ ఆర్ఎస్ఈటీఐ సిబ్బంది ఆశన్న మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ సభకు కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘ నాయకులు

**ప్రజాదర్బార్,కరీంనగర్:** గురువారం 7న గోవాలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో జరిగే ఓబిసి మహాసభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకుల తో కదలివచ్చి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో చలో గోవాకు జెండా ఊపి బయలుదేరారు.. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై గోవాలో జరిగే మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ కు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రూపొందిస్తారనీ తెలిపారు.ఈ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పదివేల మంది ఓబీసీ ప్రతినిధులు పాల్గొంటారని దేశంలోని దేశంలోని అఖిలపక్ష బీసీ నేతలు హాజరవుతారని తెలిపారు. దేశవ్యాప్తంగా జనాభా దామాషా ప్రకారం 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని, బీసీలపై విధించిన క్రిమిలేయర్లు రద్దు చేయాలని,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రధాన డిమాండ్ ల పై చర్చించి నున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఓబీసీ రిజర్వేషన్లు అమలులోకి వచ్చినటువంటి రోజైన ఆగస్టు 7న జాతీయ ఓబిసి మహాసభ లను అన్ని రాష్ట్రాలలో నిర్వహిస్తామని ఈసారి పదవ మహాసభను గోవా



రాష్ట్రంలోని డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దేశంలో చారిత్రాత్మకంగా ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాకేశ్ చారి, మహిళా సంఘం అధ్యక్షురాలు గంగిపల్లి అరుణ,సురేందర్, వాయిలరాజ్ కుమార్, రవి గోపాల్, మోత్కూరు. శ్రీనివాస్, శ్రావణి, తిరుమల తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు తరలి వెళ్లారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**కోదాడ,ఆగస్టు06(ప్రజాదర్బార్):** ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్, అంబేద్కర్ కాలనీ మండల పరిధిలోని కాపుగల్లు, గుడిబండ, కూచిపూడి ప్రభుత్వ పాఠశాలలో ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిఆర్సి నివేదికను తెప్పించుకొని 52 శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలన్నారు. పదోన్నతులలో ఎటువంటి పొరపాటు జరగకుండా పారదర్శకంగా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు చేపట్టడం పట్ల ఎస్ టి యు సంఘ పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఎం వెంకటరమణ, జిల్లా నాయకులు బి రామచంద్ర రెడ్డి, సింగిరికొండ ఉపేందర్ , కీత సుధాకర్, మోతిలాల్ , బర్మావత్ హరి ప్రసాద్, మంద పుల్లయ్య, కోదాడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. చంద్రశేఖర్, తేరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు నేతలు

**దేవరకొండ (కొండ మల్లేపల్లి), ఆగస్టు 6, (ప్రజాదర్బార్):** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పలువురు నేతలు పేర్కొన్నారు. కొండ మల్లేపల్లి మండల పరిధిలోని గౌరికుంట తండాలో వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ డా" దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి వేమాన్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మికచింతన అలవర్చుకుని భక్తి మార్గం వైపు నడవాలని, ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు



కేసాని లింగారెడ్డి, మాజీ సర్పంచ్ రమావత్ దీప్లా నాయక్, పెద్ది శెట్టి సత్యం, తులసీరామ్, కృష్ణా నాయక్, జెల్ సింగ్, రమేష్, శివ, గిరి పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు





**మునిపల్లి, ఆగస్టు 06 (ప్రజాదర్బార్)** మండల పరిధిలోని పెద్ద చల్మెడ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలు ఐసిడిఎస్ నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదట టీకాగా గా పనిచేస్తుందని పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లి పాలు పట్టించాలన్నారు. తల్లిపాలు తాగితే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో రోగ నిరోధక శక్తితో పెరుగుతారని తెలిపారు పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని 7వ నుండి తల్లిపాలతో సహా ఇతర పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగరాజు, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అజయ్, అంగన్వాడీ టీచర్ రేణుక, శాంతమ్మ, ఆయమ్మ అనిత పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు

**నిజామాబాద్ ఆగస్టు 06: ప్రజా దర్బార్ ప్రతినిధి:** తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో బాగంగా 42% శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుతం మీద ఒత్తిడి తేవడానికి సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఈర్వత్రి అనిల్ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జనతార్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. వారితోపాటు బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అడవల ఆత్మరామ్, వేల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ బైరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఉద్యమానికి శక్తి నిచ్చిన మేధావి జయశంకర్ సార్

### ఆయన పోరాటం అనేక తరాలకు స్ఫూర్తి

### జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**తాండూర్ ఆగస్టు 6( ప్రజాదర్బార్ )** తెలంగాణ ఉద్యమానికి శక్తినిచ్చిన మేధావి తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక ఉద్యమ తేజం బిసి బిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఈరోజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ జయశంకర్ సార్ కేవలం ఉద్యమ నాయకుడు కాదు తెలంగాణ రాష్ట్రాన్ని బడుగు, బలహీన వర్గాలకి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో పని చేసిన మేధోవంతుడు. ఆయన కలలు కన్న తెలంగాణలో బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఉండాలని, వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని స్పష్టంగా పేర్కొన్నారని రాజ్ కుమార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అనేక సందర్భాల్లో బీసీల స్థితిగతులను విశ్లేషించి, వారి జీవితాల్లో తార్కికమైన మార్పు కోసం ప్రభుత్వ విధానాలు రూపకల్పన చేయాలని పలు సూచనలు చేశారన్నారు. ప్రొ. జయశంకర్ చూపిన మార్గం సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యత, వెనుకబడిన వర్గాల సమగ్ర అభివృద్ధి. ఆ ఆశయాలను పునఃస్మరించుకుంటూ,బీసీ హక్కుల సాధన కోసం నిరంతరంగా పనిచేయడమే ఆయనకు నిజమైన గౌరవం అని అన్నారు.

## అంతరాయం లేని విద్యుత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే జిఎంఆర్ వెల్లడి

### సబ్స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు, ఆగస్టు 6, (ప్రజా దర్బార్):** రాష్ట్ర ప్రజలకు అంతరాయం లేని విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండల పరిధిలోని లకుడారం గ్రామంలో మూడు కోట్ల 76 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో యాదగిరి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, విద్యుత్ శాఖ ఏడి తులసీరామ్, దశరథ రెడ్డి, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి పాల్గొన్నారు.



లూర్దుమాత పాఠశాలలో అంగరంగ వైభవంగా

# వనమహోత్సవ వేడుకలు




**తల్లాడ, ఆగస్టు 6 (ప్రజాదర్బార్) :**

మండల పరిధిలో నారాయణపురం లూర్దుమాత హై స్కూల్ నందు,రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ రాష్ట్రం చెయ్యాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహెూత్సవ వేడుకలు లూర్దుమాత పాఠశాలలో అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు, డిస్టిక్ క్యాబినెట కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జోన్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు మరియు లూర్దుమాత పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సత్య, ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ప్రసన్న, ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనమహెూత్సవం ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రసంగించారు. పాఠశాల విద్యార్థులు చెట్లను నరకడం వల్ల వచ్చే నష్టాలను నాటిక రూపంలో, డాన్స్ రూపంలో ప్రదర్శించి ప్రేక్షకుల మనసును ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ రకరకాల మొక్కలు తెచ్చి నాటారు. స్కూలు ప్రాంగణం అంతా పచ్చదనంతో కలకల్లాడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు చర్యలు

వైద్య అధికారి డాక్టర్ గుగులోత్ రవి



**మరిపెడ ప్రజా దర్బార్ ఆగస్టు 6 :-**

మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ఆగష్టు 11 వ తారీకు జరిగే కార్యక్రమం గురించి మండల స్థాయి అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో సోమ్లాల్ హాజరు అయ్యారు. డాక్టర్ రవి మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు మరిపెడ మండలం పరిధిలో 1-19 సంవత్సరాలు ఉన్నా 20862మంది పిల్లలకు ఆల్బండాజోలు టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.నులిపురుగులు ఉన్నా పిల్లలు తరుచుగా కడుపు నొప్పి చెప్పడం, ఆకలి మందగించడం, చదువు పై శ్రద్ధ తగ్గడం,రక్త హీనత, బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, పల్లె దవాఖాన సిబ్బంది, ఐసీడీస్ సూపెర్వైసోర్ ఉష, టీచర్స్,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని

## పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఆగస్టు 6(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాన్ని వేగంగా, నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్

# త్యాగాలు అందరికి ఆదర్శం

కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి, ఆగస్ట్ 6,(ప్రజాదర్బార్):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు మనందరికి ఆదర్శమని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. బుధవారం తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గౌతంనగర్ లోని జయశంకర్ విగ్రహానికి కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకు లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత ను ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయా దవ్, బైరు అనిల్ పాల్గొన్నారు.

# తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

కలెక్టర్ పమేలా సత్పతి






**ప్రజాదర్బార్, కరీంనగర్:**

తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని.. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా గంటలోపు ముర్రుపాలు తాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ వైద్య కళాశాల విద్యార్థులు తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణులు, తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించా లన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలా మృతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ స్కానింగ్ ఎప్పుడు చేస్తారో, ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఇస్తారో అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువుకు తప్పనిసరిగా ఏడాది పాటు పాలు ఇవ్వాలని తల్లులకు సూచించారు. మూఢ నమ్మకాలకు దూరం ఉండి వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్ఎంవో నవీన, సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ప్రొపెసర్ జయశంకర్ సార్ చేసిన

# త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకం

**చేవెళ్ల, ఆగస్ట్ 06(ప్రజాదర్బార్):**

తెలంగాణ సాధనకు జయశంకర్ జీవితంఅంకితం చేవెళ్ల, ఆగస్ట్ 06(ప్రజాదర్బార్): తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి లు,చేవెళ్ల కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గ కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణపణంగా కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా, చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి, మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శకంగా నిలిచారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ కోసం జయశంకర్ సార్ చేసిన త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చన్వల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి ,శ్రీనివాస్ చారి,ఆనంద్ చారి, శేఖర్ చారి, శ్రీనివాస్ చారి రాజు చారి పాల్గొన్నారు.



## చేవెళ్ల మున్సిపల్ నూతన కమిషనర్‌కు

# బీజేపీ నాయకుల సన్మానం



**చేవెళ్ల, ఆగస్ట్ 06(ప్రజాదర్బార్):**

చేవెళ్ల మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. కమిషనర్ ఎం. వెంకటేశం కు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి అభినంద నలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలనీ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనీ కోరారు. కమిషనర్ స్పందిస్తూ తాను ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా బీజేపీ నేతల నివాళి అర్పించారు. మాజీ కేంద్ర మంత్రి, ప్రజా హితైషిణి సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలోని ప్రధాన చౌరస్తా లో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడు తూ ఆమె సేవలను స్మరించుకుంటూ,దేశానికి ఆమె అందించిన విశిష్ట సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఆమె రాజకీయ జీవితం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల రూరల్ అధ్యక్షులు శ్రీకాంత్ శర్వలింగం,జైశంకర్ ,చీర,శ్రీనివాస్ ,కుంచం శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ అశోక్, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ ,శివ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి రవి, శంకర చారి, పాగా వెంకటేష్, బాల్ రెడ్డి, గోవర్ధన్, కృష్ణమోహన్, గణేష్, ప్రకాష,దామోదర్, యధయ్య ,రాఘవేందర్ రెడ్డి,రమేష్, జైసింహా రెడ్డి, రాఘవేందర్,వెంకటేష్ పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక

# శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు

**యాదాద్రి(బీబీనగర్) ఆగస్టు 06 (ప్రజాదర్బార్)**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, ఆగస్టు 11, 12, 13 తేదీలలో భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు. బుధవారం బీబీనగర్ మండలంలోని బట్టుగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వే మండల కార్యదర్శి పవన్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ స్వాగత సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రభుత్వ విద్య నిర్లక్ష్యానికి గురవుతుందని, ప్రభుత్వ పాఠశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా విద్యార్థులకు రావాల్సిన రెండు జతల దుస్తులు ఇప్పటికీ పాఠశాలకు అందించలేదని, కొన్ని పాఠశాలలో ఏకరూప దుస్తులు మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం జూన్లోనే రెండు జతల దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేసేది. కానీ ఇప్పటికీ ఏకరూపు దుస్తులే కొన్ని పాఠశాలలో ఇవ్వడం జరిగింది. ఆగస్టు 15 స్వాతంత్రం దినోత్సవం జరుపుకుంటున్న రోజున పాత దుస్తులతో వచ్చే పరిస్థితి ఉన్నదని కావున ప్రభుత్వం స్పందించి ఆగస్టు 15 వరకు దుస్తులు పంపిణీ చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదు విద్యార్థులకు అందమైన భోజనం భోజనం పెట్టకపోతే ఫుడ్ పాయిజన్ గురే పరిస్థితి ఉన్నది రాష్ట్ర వ్యాప్తంగా రోజుకో గురుకులల్లో ఫుడ్ పాయిజానికి గురవుతున్నారని, మధ్యాహ్నం భోజన పథకానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని, అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వం పాఠశాల బలోపేతం చేస్తున్నామని అని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం, అదే ఎమ్మెల్యేలు స్వయాన ఎమ్మెల్యేలే అనుమతులు లేని పాఠశాల ప్రారంభించడం సిగ్గుచేటని, ఈ తరుణంలో ఆగస్టు 11, 12, 13 తేదీలలో భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ దిక్షణ తరగతుల్లో విద్యారంగంలో ఏడుకొండల సమస్యలు తవాలపై చర్చించి భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని ఇచ్చిన తరగతులు జయప్రదం చేయాలని, ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భగత్, ప్రవీణ్, చక్రి, మమత, శిరీష పూజ పాల్గొన్నారు.



## సీతారాంపురం గ్రామంలో

## చేతిపంపులకు మరమ్మతులు



**వైరా/కారేపల్లి ప్రజాదర్బర్ ఆగస్టు 6**

సింగరేణి మండలం లోని సీతారాంపురం గ్రామంలో బుధవారం బోర్ మెకానిక్ వంకుడొత్ మోహన్ ఆధ్వర్యంలో చేతిపంపులకు మరమ్మతులు చేపట్టారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో ఇటీవల మరమ్మతులకు నోచుకొని చేతిపంపులకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మోహన్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి రావాల్సిన వేతనాలు సరిగా అందడం లేదని, ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చేందుకు వేతనాలు రాకున్నా గ్రమ ప్రజల కోసం పని చేస్తున్నట్లు తెలిపారు.

ఫేక్ అటెండెన్స్‌పై పలువురు కార్యదర్శులకు

# షోకాజ్ నోటీసులు జారీ

**బూర్గంపాడు ప్రజాదర్బార్ ఆగస్టు 06**

రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల ఫేక్ అటెండెన్స్ లో పలువురు కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మరికొందరికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫేక్ అటెండెన్స్ విషయంలో కలెక్టర్ జితేష్ పాటిల్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో సీరియస్ అయ్యారు. జిల్లావ్యాప్తంగా 42 మంది పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం షోకాస్ నోటీసులు జారీ చేశారు. ఇందులో భాగంగా మండలంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు అయిన పినపాక పట్టి నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి. విజయ్ కుమార్, సారపాక పంచాయతీ ఈవో కే .మహేష్, బూర్గంపహాడ్ పంచాయతీ ఈవో బి. ప్రభాకర్, కోయగూడెం పంచాయతీ కార్యదర్శి డి. శ్రీకాంత్, తాళ్ల గొమ్మూరు పంచాయతీ కార్యదర్శి టీ. మురళీకృష్ణ, లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి బి విజయ్ కుమార్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ లలో రోజువారి పనులలో సమయానికి విధులలో హాజరు కాకపోవడం ఫేక్ అటెండెన్స్ వేయించడంతో షోకాస్ నోటీసులు జారీ చేశారు కాక పంచాయతీ కార్యదర్శుల విధుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించడంతో ఇన్చార్జి ఎంపిఓ బాలయ్య షోకాస్ నోటీసు జారీ చేసినట్లు తెలుస్తోంది.

## సాముల శివారెడ్డిని పరామర్శించిన

## కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ



**హుజూర్నగర్ ఆగస్టు 6 ప్రజా దర్బార్**

హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డికీ ఇటీవల కాలుకి గాయమై అది ఇన్ఫెక్షన్ అయి శాస్త్ర చికిత్స జరిగింది. హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన సాముల శివారెడ్డి ఈరోజు ఆయన నివాసంలో పరామర్శించి ఆయనయోగ క్షేమాల్నిఅడిగి తెలుసుకున్నారు. కొద్దిరోజులు విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ జక్కులమల్లయ్య,సమ్మెటసుబ్బరాజు,అబ్దుల్ మజీద్, కోలమట్టయ్య,బొడ్డు గోవిందరావు,పి.రామ్మూర్తి,చిన్నం శ్రీనివాస్ , బంటు సైదులు,ఎస్కే ముస్తఫా, ఇట్టి మల్ల బెంజిమెన్,భార్గవ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్

# జయశంకర్ జయంతి

టీఎన్ జిఓ ప్రెసిడెంట్ డెక్కా నరసింహారావు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 6 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం టిఎన్ జిఓ కార్యాలయం నందు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను టిఎన్ జీవో ప్రెసిడెంట్ డెక్కా నరసింహారావు,ప్రధాన కార్యదర్శి గగ్గులూరి బాలకృష్ణల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నారని, అట్టి తెలంగాణకు దశ దిశ సూచించిన దిక్సూచి లాంటి మహెూన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ రని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రతి తెలంగాణ పౌరుడు గుర్తుంచుకోదగిన మహెూన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు రాజేష్ అంజిబాబు ప్రమోద్ శ్రీనివాస్ హరీష్ పాషా పదికారు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

THURSDAY, 07 AUGUST 2025

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

### సిపిఐ (ఎంఎల్ )



**హుజురాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా దర్బార్ ):** పిడిఎస్యుఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ..జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లోని వైన్ షాపుల నుంచి యథేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతోందని, దీనిపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**అధిక ధరలు, నాణ్యతలేని ఆహారం:**

అంగిడి కుమార్ మాట్లాడుతూ... బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్ళలో గంటల తరబడి మద్యం మద్యం సేవిస్తూ అమ్మకాలు జరుగుతున్నాయని దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం అమ్ముతూ ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారని, అంతేకాకుండా నాణ్యతలేని తినుబండారాలు అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారని ఆరోపించారు.

**వైన్ షాపుల లైసెన్స్‌లు రద్దు చేయాలి:**

బెల్ట్ షాపులను నడుపుతున్న వైన్ షాపుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని ఆయన ఎక్సైజ్ శాఖను డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల యజమానులపైనా, వాటి నిర్వాహకులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జగన్ తదితరులు పాల్గొన్నారు. బెల్ట్ షాపుల దందాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అంగిడి కుమార్ హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర బిసి నేతలతో కలిసి డిల్లీలో సమావేశం

### బిజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా దర్బార్):** నేడు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా సభా స్థలిని పరిశీలించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ.లు మల్లు రవి, సురేష్ షెట్కార్, విప్ అది శ్రీనివాస్,జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ తదితరులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

## జయశంకర్ జయంతి వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా దర్బార్):** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్లో బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక, తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ,రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం నిర్మాణం వెనుక ఉన్న శక్తి అయిన జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసినఅధ్యయ నాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నుషిత, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కక్ష్య సాధింపు కోసం వినాయక మండపం కూల్చాలని ఫిర్యాదు

### ఒక్కరి ఫిర్యాదుతో కదిలిన హైడ్రా, టౌన్ ప్లానింగ్ అధికారులు

### అడ్డుకొని కొన్ని రోజులు గడువుకోరిన కాలనీవాసులు



**మేడిపల్లి,ఆగస్టు06(ప్రజాదర్బార్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో ఇంటికి వినాయక మండపం అడ్డుగా ఉందని,కాలనీవాసుల మీద కక్ష్య సాదించాలని ఇంటి యజమాని హైడ్రాలో ఫిర్యాదు చేశారు.దీంతో బుధవారం హైడ్రా అధికారులు బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ అదికారులు జేసిబీతో కూల్చడానికి సిద్ధమయ్యారు.కాలనీవాసులు మహిళలు అడ్డుకొని అక్కడికి చేరుకొని అడ్డుపడి కాలనీలో వినాయకుని పండగ నిర్వహించుకోవడం, మరే ఇతర కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తాం మని దీనిని కూల్చడం ఏంటని ప్రశ్నించారు. అయినా అదికారులు వినకపోవడం తో కొన్ని రోజులు గడువు కోరి రాతపూర్వకంగా కాలనీవాసుల సంతకాలతో రాసి ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ వినాయక మండపాన్ని 2012లో కొంతమంది దాతల సహకారంతో నిర్మించడం జరిగిందని,ఈ మండ పాన్ని కేవలం వినాయక చవితికి నవరాత్రుల కోసమే ఉపయోగిస్తామని అన్నారు.ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూల్చివేయడానికి హైడ్రాకు సంబంధించిన అధికారులు రావడం సిగ్గుచేటు అని అన్నారు. దీనిపై ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండా హైడ్రా అధికారులు, మున్సిపల్ అధికారులు జెసిబీ ని తీసుకువచ్చి దేవునికి సంబంధించిన మండపాన్ని కూల్చివేయడానికి రావడం సిగ్గుచేటు అని కాలనీ వాసులు త్రీవ ఆగ్రహం చెందారు.మండపంపై ఫిర్యాదు చేసిన వ్యక్తి నిబందనలకు లోబడి ఇంటి నిర్మాణం చేపట్టలేదని ఆ ఇంటిపై హైడ్రాకు, స్థానికి మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఫంక్షన్ హాల్ స్థలంకై సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



**బూర్గంపాడు ప్రజాదర్బార్ ఆగస్టు 06 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలో ఒక ఫంక్షన్ హాల్ స్థలం కొరకు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ కి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఫంక్షన్ హాల్ లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడానికి సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్ అందుబాటులో ఉంటే అది గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు వివరించారు.

**ప్రజా ప్రతినిధుల మద్దతు**

గ్రామ ప్రజల తరపున ఈ వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో బూసిరెడ్డి శంకర్ రెడ్డి (మాజీ రోటరీ గవర్నర్), కుందురు శ్రీనివాసరెడ్డి, రెడెం రవీందర్ రెడ్డి, రెడెం కోటి రెడ్డి, పిల్లలమరి సుధాకర్, సమర సింహ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో ఫంక్షన్ హాల్ అవశ్యకత చాలా ఉందని, దీని నిర్మాణానికి సబ్ కలెక్టర్ తగిన స్థలాన్ని కేటాయించి సహాయం చేయాలని కోరారు.

**భవిష్యత్తుకు ఆశ**

ఈ విజ్ఞప్తిని పరిశీలించి, గ్రామ ప్రజల కష్టాలను తీర్చడానికి త్వరగా స్థలాన్ని కేటాయించాలని సబ్ కలెక్టర్ గారిని వారు సవినయంగా కోరారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో వైద్య శిబిరం

**హుజురాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా దర్బార్):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది.ఇందులో జ్వరంతో బాధపడుతున్న ఆరుగురికి రక్తపూతలు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించడం జరిగింది.ఈ సందర్భంగా వసతి గృహం లోని బాలురకు డాక్టర్ ఫర్హానుద్దీన్ వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని విద్యార్థులకు సూచించినారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ లచ్చయ్య,వైస్ ప్రిన్సిపాల్ జే రామ్ సింగ్, డాక్టర్ శ్రీధరచారి, సూపర్వైజర్స్ రత్నకుమారి, సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం రజిత ఆశా కార్యకర్త లు రహీమున్నీసా, శ్రీలత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**తల్లి పాలు బిడ్డకి అమృతంలాంటివి**

**తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం**

**మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్**



జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా పాలిచ్చే తల్లులకి మరియు గర్భవతులకు తల్లి పాల ప్రాముఖ్యత పై హెల్త్ ఎడ్యుకేటరు ఎ మోహన్ రెడ్డి ఆరోగ్య అవగాహన కార్యక్రమమును నిర్వహించినారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకి సంజీవనిలాంటివి మరియు అమృతం లాంటివి అన్నారు. చంటి పిల్లలకి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలను మాత్రమే ఇవ్వాలని, అ తర్వాత అనుబంధ ఆహారం ఇస్తూ తల్లి పాలను రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు ఇవ్వాలని తల్లులకు మరియు గర్భవతులకు అవగాహన కల్పించినారు. తల్లి పాలలో అనేక రకాల పోషకాలు వుంటాయి.తల్లి పాల వలన బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది, న్యూమోనియా, నీళ్ల విరోచనాలు,ఉబకాయం, అలర్జీలు రాకుండా కాపాడుతాయి మరియు తల్లి బిడ్డల మధ్య ప్రేమ, అనుబంధం పెరుగు తుంది అని తల్లులకు తెలియపరిచినారు. అదేవిధంగా తల్లులకు గర్భశాయ మరియు రొమ్ము క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి అన్నారు.

తల్లులలో మధుమేహం, అధిక బరువు, మానసిక ఒత్తిడి రాకుండా కాపాడుతాయిమరియు వెంటనే గర్భం రాకుండా తాత్కాలిక కుటుంబ నియంత్రణ విధానంగా పని చేస్తుంది అని పాలిచ్చే తల్లులకు మరియు గర్భవతులకు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమములో యునాని డాక్టర్ మౌనిక, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ,పంచాయతీ సెక్రటరీ రాము, ఫార్మసీ ఆఫీసర్ రాజశ్రీధర్రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, రమ, అంగన్వాడీ టీచర్స్ రేష్మ, హజరత్ ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, రాజు ప్రధానోపాధ్యాయులు, సుమలత, మణి, మల్లేశ్వరి, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు



**నల్లగొండ ఆగస్టు 06 (ప్రజాదర్బార్)** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ గారు అన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో సైబర్ జాగారుకత దివాస్ సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణం పోలీసు ఆడిటోరియం లో ప్రగతి కళాశాల విద్యార్థుల కు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహన తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్దులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని, సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల యువతకు తెలియజేశారు.అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్.సి ఆర్ పి పోర్టల్ %షఉఉ.ఎఎవతీఉతీఅఎవ.స్త్రశీజ.అఅ%లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారని తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి సైబర్ క్రైమ్ ఎస్.ఐ విష్ణు,2 టౌన్ ఎస్.ఐ సైదులు, సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రియాజ్,కానిస్టేబుల్ మోక్షిద్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### నిర్మాణంలో సమస్యలు పరిష్కరించుకుంటూ పురోగతి సాధించాలి

### కేతపల్లిలో అధికారులతో కలెక్టర్ సమీక్ష



**నకిరేకల్ ఆగస్టు 06 (ప్రజాదర్బార్)** నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు.నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు.పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని,ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. "మన ఇసుక మన వాహనం" ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు.

ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల రుణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

## టీపీఎఫ్ ఆధ్వర్యంలో గద్దర్ అన్నకు ఘన నివాళి

### ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి వేడుకలు

**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి ఆగస్టు 6.** తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పిక కిరణ్ అధ్వరములో ఘనంగా ప్రజాధనంక గద్దర్ అన్న మూడో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ముఖ్య అతిథిగా కామ్రేడ్ గద్దరన్న చిత్రపటానికి పూలదండలతో ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గట్టయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ గద్దర్ అన్న తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన ప్రజాసామిక తెలంగాణ ప్రజా స్వామిక తెలంగాణ కోసం ప్రజలు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని గద్దర్ అన్న విప్లవ సాంస్కృతికోద్యమ సారధి ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న తన ఆట,పాట మాటతో పాలకవర్గాల దోపిడి దౌర్జన్యాలపై ప్రజల్ని చైతన్యవంతం చేయడమే కాకుండా ప్రజా ఉద్యమాల వైపు నడిపించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది, యువతరాన్ని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షించడంలో ఆయన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత దోహాధం చేశాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి గని కార్మికులను సమీకరించడానికి బాయి నుండి బాయి.కార్యక్రమం తెలంగాణ కొంగు బంగారం సింగరేణిలో ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఆయన ఆట పాట మాటను నిర్మూలించడానికి రాజ్యం కాల్చిన తూటాలను సైతం ధిక్కరించి రాజ్య హింసను దోపిడి వ్యవస్థను ఎండ కట్టిందన్నారు. అలాగే సాంస్కృకోద్యమానికి ఆయన లోటు ఎనలేనిది, ప్రజా గళాలు, కళాలు కలుషితమవుతున్న నేటి సాంస్కృతిక ఉద్యమ, భావవాదం వైపు కొట్టుకుపోతున్న తరుణంలో ఆయన లోటు తీర్చలేనిది. ఆయన వదిలి వెళ్ళిన విప్లవ సాంస్కృతిక ఉద్యమ బాధ్యతను భుజానికి ఎత్తుకుందాం

ఇదే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. అమరుడు గద్దర్ అన్నకు సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రజా సంఘాలు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి జనార్ధన్, దుబాసి పార్వతి, కర్ణాటక సమ్మయ్య. అయితే బాపు. కోడిమేత సరస్వతి,సంజీవ్, వావిలాల లక్ష్మణ్, దేవి సత్యం, రాసమల్ల భద్రయ్య, జైపాల్ సింగ్, అక్కల బాపు,రాజన్న. పాల్గొన్నారు.



## దేవతారాధనతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఆగస్టు, 6,**
జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ఈస్ట్ లోని శ్రీ సంకట విమోచన వీరాంజనేయ ఆలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో. కాలనీ సంక్షేమ అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి చక్రవర్తి ట్రెజరర్ వెంకట్రెడ్డి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమ్మయ్య, శంకర్, రామచందర్, రాజ్ కుమార్, ఓబయ్య, గంగాధర్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, ఎల్లా గౌడ్, శంకర్,బాల మల్లేష్, కాలే నాగేష్, బలరాం, నార్లకంటి కుమార్, శ్రీకాంత్, ఉమాపతి, వేణుగోపాల్, సతీష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఆగస్టు 6,ప్రజా దర్బార్:**
తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని,ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని,1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు,ఉర్దూ,హిందీ,ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని,స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని,రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్,ఎస్.సి వెల్ఫేర్ అధికారి ఉమాపతి,డి. పి. ఆర్. ఓ. రషీద్,సి పి. ఓ. యోగానంద్,డి. వై. ఎస్. ఓ. వెంకటేష్,వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్,ఈశ్వర్ రెడ్డి, అధికారులు ఎ. ఓ. జయసుధ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,వార్డెన్ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను అభివృద్ధి పరచడంలో పన్నులు కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఆగస్టు 6(ప్రజాదర్బార్)**
గ్రంథాలయాలను అభివృద్ధిపరిచేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయ పన్నులను తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రంథాలయ పన్ను వసూలు కమిటీతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థలకు ప్రధాన ఆదాయ వనరులు గ్రంథాలయ పన్ను మాత్రమేనని, పన్నుల వసూలు ను బట్టి జిల్లాలో అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లు చెల్లించాల్సిన గ్రంథాలయ పన్నులను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గత 5 సంవత్సరాలుగా చెల్లించాల్సిన గ్రంథాలయ బకాయి పన్నును చెల్లించే దిశగా అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆయన సూచించారు. గ్రంథాలయాలను జ్ఞానాన్ని పెంపొందించే దిశగా తీర్చిదిద్దాలని, భవిష్యత్ తరాలకు కూడా ఎంత గానో ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. అధికారులు గ్రంథాలయాలను సందర్శిస్తూ అవసరాల మేరకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను సమకూర్చే ందుకు తమ తోడుపాటు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, గ్రంథాలయ కార్యదర్శి సురేష్, మున్సిపల్ కమిషనర్లు బలరాం నాయక్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్య లు పాల్గొన్నారు.



# ఎర్ర సూర్యుడు నేలకొరిగాడు

**అయోధ్య మృతితో అలుముకున్న విషాదం**
**జోహార్ కామ్రేడ్ అయోధ్య జోహార్**
**విప్లవ జోహార్లు అర్పిస్తూ**
**బూర్గంపాడు సిపిఐ మండల సమితి**





**బూర్గంపాడు ప్రజాదర్బార్ ఆగస్టు 06**
భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ, పేదల పక్షపాతి, కామ్రేడ్ అయోధ్య అకాల మృతికి సిపిఐ బూర్గంపాడు మండల సమితి విప్లవ జోహార్లు అర్పిస్తుంది. నాలుగు దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పాత బూర్గంపాడు తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారిలో అయోధ్య ఒకరు . నిరాడంబర జీవితం, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే తత్వం, ఆయన మృతి చెందారని అనే వార్త నిజం కాకూడదని కార్యకర్తలు కోరుకుంటున్నారు. శ్రామికుల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన అయోధ్య గారి మృతి విచారకరం. ఒకప్పుడు బూర్గంపాడు, తర్వాత పినపాక నియోజకవర్గంలో కామ్రేడ్ అయోధ్య మార్క్ ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో మరువలేనిది. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర బూర్గంపాడు మోత ఇరవెండి పినపాక మండలంలో భాగమైన , మండలాల్లో ఏ రాయినైనా ఏ చెట్టునైన అడిగిన అయోధ్య పోరాట పటిమ చెప్పకనే చెబుతాయి. గిరిజనుల సమస్యలపై, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోలవరం నిర్వాసితుల సమస్యలపై 2006వ సంవత్సరంలో అప్పటి రాజశేఖర్రెడ్డి ప్రభుత్వాన్నిప్రశ్నిస్తూ మండలం కోయిదా నుండి భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి ఐటిడిఏ కార్యాలయాన్ని 48 గంటలు పాటు ముట్టడించి, బూర్గంపాడు మండల నిర్వాసితుల సమస్యలను ఎలుగెత్తి చాటి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించిన మహా నాయకుడు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారి పేరు చెప్పుకోవడంలో ఎవరికి అతిశయోక్తి కాదు. కార్యకర్తలను పలకరించే విధానంలో, వారితో కలిసి మెలిసి ప్రయాణం చేయడంలో స్నేహితుడిగా, అన్నగా, తమ్ముడుగా, అయోధ్య ముందుండేవారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల్లో, పేదల మనసుల్లో అతుక్కుపోయిన అయోధ్య అకస్మాత్తుగా మృతి చెందారని తెలియటంతో మండల ప్రజలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒకప్పుడు బూర్గంపాడు నేటి పినపాక నియోజకవర్గం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగు దఫాలుగా శాసనసభ్యులుగా కుంజా బిక్షం, పాయం వెంకటేశ్వర్లు విజయాల్లో అయోధ్య పాత్ర మరువలేనిది. జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పాటుపడిన మహనీయుడు అయోధ్య. శ్రామికుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, సమ సమాజ స్థాపన కొరకు నిరంతరం పోరాడి నేడు నేలకొరిగిన మా అభిమాన నాయకుడు కామ్రేడ్ అయోధ్య మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బూర్గంపాడు మండల సమితి తరపున విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి ఆలోచనలు ఆదర్శాలు ఈ తరం ఉద్యమకారులకు మార్గదర్శిగా నిలవాలని, మా, మీ, మనందరి నాయకుడు అయోధ్య కి మరోసారి విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం.

## సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు ఆదర్శ పాఠశాలలు

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్**



**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 06(ప్రజా దర్బార్):**
నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన విద్యార్థుల కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమంలో బుధవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంటాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా కల్చరల్ ఫెస్టివల్ చదువుతోనే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తుందని, విద్యార్థులు బాల్యం నుంచే దేశ భక్తిని అలవర్చు కోవాలని ఎమ్మెల్యే గారు అన్నారు. గ్రామీణ ప్రాంతా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు లికేంద్ర ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసిందని,లి ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో సీసీ నిర్మాణం, ఆర్టీసీ ఆదనపు సేవలు, మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సాహపంక్తి భోజనంచేశారు.



## కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు రాజయ్యకు లేదు

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు**

**రఘునాథపల్లి ఆగస్టు:6(ప్రజా దర్బార్)**
తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్గన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధమ స్థానంలో ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీ విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యకు లేదని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అన్నారు.బుధవారం స్థానిక ఏ ఎస్ ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... కడియం శ్రీహరిని విమర్శించే నైతిక విలువ మీకు లేదని మీ పై ప్రజలు అగ్రంతో ఉన్నారని తరిమి కొడతారని వారు హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని కాంగ్రెస్ నాయకుల ఇంటి చుట్టూ తిరిగినప్పుడు గాంధీభవన్ ముందు మహిళలు ధర్నాలు చేసిన విషయం మర్చిపోయావా అని అన్నారు.అవినీతి చక్రవర్తి రాజయ్య ఇప్పటికైనా పద్ధతి మార్చుకో లేకపోతే ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు అన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాక స్టేషన్గన్పూర్ నియోజకవర్గానికి 1000 కోట్లతో అభివృద్ధి పనులు తెచ్చారని జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలని వారన్నారు. అభివృద్ధికి సలహాలు ఇస్తే బాగుంటది తప్ప విమర్శలు చేస్తే మేము కూడా మీపై విమర్శలు చేసే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మీరు ఎక్కడైనా అభివృద్ధి చేశారా అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం మేము చేసిన అభివృద్ధి ఏమిటో మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసని మేము ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి సిద్ధమని వారు అన్నారు. రాజయ్య తీరు బాగాలేదని ప్రజలు అంటున్నారు.రాజయ్య ఎంబడుండే నాయకులు ఎవరికి కూడా ప్రజలలో మంచి పేరు లేదని, కడియం శ్రీహరి కడిగిన బంగారం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, కొయ్యడ ప్రభాకర్, గొరిగి రవి,నామాల బుచ్చయ్య,కడారి రవి, ఎండి భాష్ మియా, ఈశ్వరయ్య, లక్ష్మారెడ్డి, తోటకూరి రమేష్, కొమురెల్లి, మూడు ధర్మ, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి(భువనగిరి) ఆగస్టు 06 (ప్రజాదర్బార్)**
విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం బీబీనగర్ మండలం గూడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ లో లైబ్రరీని, సైన్స్ ల్యాబ్ పరిశీలించారు. ల్యాబ్ లో ఉన్న పరికరాలను పరిశీలించారు. విద్యార్థులు రెగ్యులర్ ప్రాక్టికల్ చేస్తుంటారా అని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లో ఎంత మంది విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారని, అందులో 10 వ తరగతి విద్యార్థుల సంఖ్య ఎంత మంది ఉన్నారని ఆరా తీశారు. 10 వ తరగతి విద్యార్థులతో కలిసి బయాలజీ క్లాస్ వినడం జరిగింది. విద్యార్థులు అందరికీ క్లాస్ బాగా అర్థమవుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండే విద్యార్థులను పరీక్షలకి ప్రిపేర్ అయేలా బోధన చేయాలని, సబ్జెక్టులలో వెనకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి అలాంటి వారి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పదవ తరగతి ఈ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణత వచ్చిన విద్యార్థులకు సైకిల్ బహుమతి గా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గద్దర్ వర్ధంతి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**అంబేద్కర్ యువజన సంఘం మక్తల్**



**మక్తల్ ఆగస్టు 6 ప్రజా దర్బార్**
మక్తల్ నియోజకవర్గం అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ గారి వర్ధంతి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ...గద్దరన్న తన పాటలతో అంటరానితనానికి, దోపిడీకి వ్యతిరేకంగా అగ్రకుల అగ్రవర్ణ పెత్తందారులు,భూస్వాములు గ్రామాలు వదిలేసి పారిపోయేలా కష్టజీవుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించి, యుద్ధభేరి మేమోగించిన ప్రజా యుద్ధ నౌక గద్దరన్న చిరస్మరణీయుడని కొనియాడినారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా,జాతిపితగా పేరొందిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారు గో బ్యాక్ ఇడ్లీ సాంబార్ అనే నినాదంతో నీళ్లు,నిధులు నియామకాలలో ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతానికి చేస్తున్న టువంటి అన్యాయం పట్ల తెలంగాణ ప్రజలను మేల్కొల్పి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగం చేశారన్నారు. కానీ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా నేటి పాలకులు ఆంధ్ర పెత్తందారులకు కాంట్రాక్టులను కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చుండూరు గగ్రామంలో అగ్రకులాల చేతుల్లో దళితుల ఊచకోతకు బలై నేటికి సరిగ్గా 34 సంవత్సరాలు ఐన సందర్భంగా దళిత మృత వీరులను స్మరించుకుంటూ ఆనాడు గద్దర్ దళిత పులులమ్మ కారం చెడు బుస్వాముల మీద కలబడి నిలబడి పోరు చేసిన అనే పాటతో కారంచేడు, చుండూరు దళితుల వీరత్వాన్ని, చైతన్యాన్ని అంటరాని వర్గాలకు,బలహీన వర్గాలకు అందించాడని, దాని కారణంగానే ఆనాడు దళితులకు రక్షణ కల్పిస్తూ వచ్చిన కఠినమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంను ఇపుడు కుట్రపూరితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాలా సులభంగా స్టేషన్ బెయిల్ ఇచ్చేలా నీరుగాడ్చిపడేస్తుందన్నారు. తన పాట ఎప్పుడు ప్రజల పక్షమే అని అమ్మ తెలంగాణమా ఆకలికేకల గానమా,పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణమా అంటూ తెలంగాణ సమాజాన్ని ఉద్యమంలో భాగం చేసి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ను ఏర్పాటు చేసి నూతన ప్రజాస్వామిక తెలంగాణకై కృషి చేశారన్నారు. ఈ క్రమంలో రౌడీ పాలకుల కిరాయి గుండాల తూటాలు గుండెలో దిగిన వెరవకుండా జీవిత చరమంకం వరకు ప్రజల పక్షాన నిలబడిన నిక్కర్చైన నాయకుడు ప్రజా గాయకుడు గద్దరన్న అని కీర్తించారు. అంతేకాకుండా లాల్-నిల్ నినాదంతో బహుజన రాజ్యాధికార కాంక్షను ఆశించారని అందుకు తగ్గట్టు ఆయన బాటలో పయనించాలన్నారు. రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన అటవీ హక్కులను లెక్కచేయకుండా అక్కడున్న ఖనిజ సంపదను బహుళ జాతి కంపెనీలకు దోచి పెడుతున్నారని అందుకు అడ్డుపడుతున్న ఆదివాసీలను నక్సలైట్ల పేరుతో యదేచ్చగా చంపేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు బ్యాగరి వెంకటేష్, సలహాదారులు పోలప్ప, కార్యవర్గ సభ్యులు అంజయ్య, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మంద నరసింహ, జీర్గల్ నాగేష్,కేవన్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, జిల్లా నాయకులు విజయ్ కుమార్, బి.ఎస్.పి అసెంబ్లీ ఇన్చార్జి పాలెం వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి చంద్రశేఖర్, ఉప్పర్ పల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బాలా కిష్టయ్య, ఆర్టిఏ నాయకులు గొల్లపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలపల్లి నారాయణ, కర్రె మంజప్పా, జుట్ల అంజప్ప, బ్యాగరి సురేష్,అంబేద్కర్ యువజన సంఘం క్రియ శీలక సభ్యులు బ్యాగరి శ్రీహరి, గొల్లపల్లి నగేష్, కోరి రంజిత్, కర్రెమ్ మారుతి, శ్రీనివాస్, సురేష్,జగ్గలి రమేష్, సౌరం భాయ్ లింగప్ప, పుడమి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రవికుమార్, యూటీఎఫ్ మండల నాయకులు కట్టెం నాగేష్ టీచర్, కర్రేమ్ రాజు, జగ్గలి బాబు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**సుల్తానాబాద్ ఆగస్టు 6 (ప్రజా దర్బార్):**
సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు సహకారంతో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతంలో భాగంగా చీర, గాజులు, పసుపు, కుంకుమలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ, కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి బాలింతలకు సీమంతం నిర్వహించామని తెలిపారు. అలాగే అమృతతుల్యమైన తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు కావలసిన పోషకపదార్థాలు పుష్కలంగా ఉంటాయని, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లి పాలు పట్టించడం వలన దీర్ఘకాల వ్యాధి నిరోధక శక్తిగా ఏర్పడి, మంచి టీకాలుగా పనిచేస్తుందని, అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటును నివారించి శరీర బరువును సమతుల్యంగా ఉంచుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోదూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, అంగన్వాడి సూపర్ వైజర్ స్వరూప రాణి, టీచర్ జూపల్లి శోభ, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్త కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి, కారోబార్ రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ లతోపాటు బాలింతలు పాల్గొన్నారు.



## ఢిల్లీలో జయశంకర్ జయంతి,

# గద్దర్ వర్ధంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరు, ఆగస్టు 6, (ప్రజాదర్బార్):**
ప్రొఫెసర్ జయశంకర్, ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో నిర్వహించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీ తుగ్లక్ రోడ్ లోని సీఎం అధికారిక నివాసంలో ఆ మహనీయుల చిత్ర పటాలకు బుధవారం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆ మహనీయులు స్వరాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతో పాటు తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు జయవీర్ రెడ్డి, మనోహర్ రెడ్డి,రాజేష్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంఎల్సీ మహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ముఖ్యనేతలతో కలసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు, ఆ మహనీయులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## రాష్ట్ర సాధనలో జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్



**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి ఆగస్టు 6.**
స్వరాష్ట్ర సాధనలో జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన త్యాగనిరతిని కొనియాడారు.ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిట్ట కొంచెం.. కూత ఘణం..

### రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు

### పెంజర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**కొత్తూరు, ఆగస్టు 6 ( ప్రజా దర్బార్):**
పిట్ట కొంచెం.. కూత ఘణం అన్న చందంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికై గ్రామస్తులచే అభినందనలు అందుకున్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుతూ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తూ సబ్ జూనియర్ జావలిన్ త్రో విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు షేక్ జకీ (8వ తరగతి), జి. చిత్ర (7వ తరగతి), నందిని (8వ తరగతి) ఈ ఘనతను సాధించారు. తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో వీరు తమ ప్రతిభను చాటి, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.

ఈ విద్యార్థుల విజయం పెంజర్ల పాఠశాలకే కాకుండా, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఒక కొత్త గుర్తింపు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను, వారికి అలుపెరుగని శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ కెపిఆర్,మోనాలిసా కృషిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు, మరియు గ్రామస్తులు ఎంతగానో ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు వారి కోచ్‌కు వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.త్వరలో జనగాం జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో కూడా వీరు అత్యద్భుతమైన ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కావాలని అందరూ ఆకాంక్షించారు. పెంజర్ల పాఠశాల విద్యార్థుల ఈ విజయం భవిష్యత్ తరాల క్రీడాకారులకు ఒక గొప్ప స్ఫూర్తిని ఇస్తుందని.. సరైన ప్రోత్సాహం లభిస్తే గ్రామీణ విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని..ఈ విజయం ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను మరోసారి చాటి చెప్పిందని పలువురు అభిప్రాయపడ్డారు. అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు ఏడు, ఎనిమిది తరగతులు చదివే విద్యార్థులు కావడం గమనార్హం.

# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి

### ప్రొ.జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన రాజకీయ నాయకులు, కలెక్టర్లు



**హనుమకొండ ప్రజాదర్బార్ ఆగస్టు 6:**
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 92 జయంతి ఉత్సవాన్ని వరంగల్ హనుమకొండ జిల్లాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా హన్మకొండలోని ఏకశిలా పార్క్ నందు గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిడబ్ల్యూఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పేయి, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా. పాల్గొన్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్ ఓ విజయలక్ష్మి,డిటిడబ్ల్యు సౌజన్య, కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్లు ఉన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో

# రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఆగస్టు 06**
బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూప్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు మరియు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూప్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా మరియు శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రి లను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ప్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్ మరియు పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు

# పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**యాదాద్రి(భువనగిరి) ఆగస్టు 06(ప్రజాదర్బార్)**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో అన్ని శాఖల అధికారులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పైవివిధ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా విఐపిలు, అధికారులకు, ఇతరులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, హ్యాండ్లూమ్, మత్స్యశాఖ, హార్టికల్చర్, మెప్మా, వైద్య, శిశు సంక్షేమ, సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి, హార్టికల్చర్ అగ్రికల్చర్, అటవీ, విద్య, ఆర్టీసీ సివిల్ సప్లై ఎలక్ట్రిసిటీ హౌసింగ్ శాఖలు శకటాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని

# ట్యాంక్ బ్యాండ్‌పై ఏర్పాటు చేయాలి

### అఖిలభారతరాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఆగస్టు 6**
జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజా యుద్ధనౌక ఉద్యమకారుడు గద్దర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్యగౌడ్. పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ సామాజిక ఉద్యమ నాయకుడని పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గ వర్గాలు మైనార్టీల కోసం మానవ హక్కుల కోసం నిరంతరం పోరాడి తన పాటలతో ప్రజలను చైతన్యం చేసిన ఉద్యమకారుడు గద్దర్ అన్నా, అన్నారు ఫాసిస్ట్ ప్రభుత్వం, కాల్చిన తుపాకు గుండ్లను వెన్నుముకలో పెట్టుకొని కూడా ప్రజా ఉద్యమాల కోసం పోరాడిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని అన్నారు గద్దర్ అన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నిర్మించాలని గద్దర్ అన్న చరిత్రను పాఠ్యపుస్తకాలో చేర్చి విద్యార్థులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు గద్దర్ అన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ. అడ్వకేట్ సాయి పూజ. రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్. మహిళా నాయకులు సత్యలక్ష్మి. సుశీల. జయమ్మ. మంగ. ఎరుకల జ్యోతి.సుజాత.గణేష్ పాల్గొన్నారు.

## ఐ వి వై పాఠశాలలో విద్యార్థి యూరప్

# మౌంట్ ఎల్బ్రస్ శిఖర అదిరోహణ




**ప్రజాదర్బార్, కరీంనగర్ :**
కరీంనగర్ సీతారాంపూర్ లోని ఐ వి వై ( సి బి ఎస్ ఇ ) పాఠశాలలో గ్రేడ్ - 9 (తొమ్మిదవ తరగతి) చదువుతున్న లెంకల వివేకానంద రెడ్డి అనే విద్యార్థి తండ్రి మహిపాల్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రపంచంలోని ఏడు శిఖరాలలో ఒకటైన యూరప్ లోని మౌంట్ ఎల్బ్రస్ 5642 మీటర్ల ఎత్తైన హిమంతో నిండి మంచుతో కప్పబడి ఉన్న ఎత్తయిన శిఖరాన్ని మాదక ద్రవ్యాలు ( డ్రగ్స్ ) గురించి ఇతరులకు అవగాహన కల్పించడానికి వాటి దుష్పరిమాణాలను తెలియజేయడానికి మాదక ద్రవ్యాలను దూరంగా ఉంచు, ప్రకృతిని ప్రేమించు అని , ఇవి నీ ఆశయాలను కూల్చి వేస్తే పర్వతాలు నీ లక్ష్యాన్ని నిలబడతాయని నినాదాలతో అధిరోహించాడు .

ఈ సందర్భంలో పాఠశాల చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ భారతదేశం నుండి ఏడుగురు వ్యక్తులు బయలుదేరగా తెలంగాణ నుండి లెంకల మహిపాల్ రెడ్డి ,వారి కుమారుడు లెంకల వివేకానంద రెడ్డి యూరప్ సందర్శించి మౌంట్ ఎల్బ్రస్ శిఖరాన్ని అధిరోహించాడని దీనికి విద్యార్థి ఆరు నెలలు శిక్షణ పొందాడని , దీనికి ఎంతో ధైర్యం ,ఓర్పు , పట్టుదల కావాలని చిన్న వయసులో ఇటువంటి పర్వతారోహణ అనేది ఎంతో సాహసంతో కూడుకున్న దని విద్యార్థి తండ్రికి విద్యార్థికి అభినందనలు తెలిపారు విద్యార్థులు చిన్న వయసు నుండి ఇటువంటి సాహసాలు చేయడమనేది నవతరానికి ఎంతో స్ఫూర్తినిస్తుందని ఇటువంటి వారు మన భారతదేశానికి గర్వకారణమని కొనియాడారు .అనంతరం తన యూరప్ యాత్ర ముగించుకొని పాఠశాలకు విచ్చేసిన లెంకల వివేకానంద రెడ్డికి, తన తల్లిదండ్రులకు విద్యార్థులు స్వాగతం పలికి, చేర్మెన్ పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ వారిని సగౌరవంగా సత్కరించడం జరిగింది.

## రైల్వే శాఖ మంత్రిని కలిసిన

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి ఆగస్టు 6.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రైల్వేలైన్, స్టేషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎంపీ కడియం కావ్య లు వినతిపత్రం అందించారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వర్యులు అశ్వినీ వైష్ణవ్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కె.నాగరాజు ,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కొత్త రైల్వే స్టేషన్ మరియు లైను ద్వారా పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఏర్పడుతుందని, బొగ్గు గనులకి నిలయమైన భూపాలపల్లి జిల్లాలో కొత్త రైల్వే స్టేషన్ అవసరం ఎంతగానో ఉందని బొగ్గు రవాణా, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా,రహదారి ప్రమాదాల నివారణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే తగిన నిర్ణయాలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com